

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 12, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


వివరాలు లోపలి పేజీల్లో



ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జనగామ, భూపాలపల్లి, తొర్రూరు, స్టేషన్‌ఘన్‌పూర్, ములుగు, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్, డోర్నకల్, పరకాల, కేసముద్రం, మరిపెడ బుధవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.. అక్కడక్కడా చిన్న సంఘటనలు మినహా పోలింగ్ మొత్తం ప్రశాంతంగా జరిగింది. బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

# పోలింగ్ ప్రశాంతం





నిర్ణీత సమయం లోపు పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అవకాశం ఇచ్చారు. పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు.. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. మున్సిపల్ పోలింగ్ మధ్యాహ్నం 3 గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాల ప్రకారం.. జనగామ మున్సిపాలిటీలో 65.10 శాతం పోలింగ్ నమోదు, భూపాలపల్లి మున్సిపాలిటీలో 58.81శాతం నమోదైంది. అలాగే తొర్రూరు మున్సిపాలిటీలో 70.56శాతం, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీలో 74.13శాతం, ములుగు మున్సిపాలిటీలో 72.84శాతం పోలింగ్ నమోదైంది. వర్ధన్నపేట మున్సిపాలిటీలో 77.22శాతం, నర్సంపేట మున్సిపాలిటీలో 74.71శాతం, మహబూబాబాద్ మున్సిపాలిటీలో 66.62 శాతం నమోదైంది. డోర్నకల్ మున్సిపాలిటీలో 73శాతం, పరకాల మున్సిపాలిటీలో 70.50శాతం కేసముద్రం మున్సిపాలిటీలో 79.5శాతం, మరిపెడ మున్సిపాలిటీలో 68.93శాతం నమోదైంది.





2 లో..

## మూగ జీవాల కేసు..

# నిగ్గుతేలేనా..

ఏడాదిగా స్టేషన్ చుట్టూ తిరుగుతున్న బాధితులు..

అధికారులు మారినా బాధితులకు దక్కని న్యాయం..

జీవనాధారం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబం..

విచారణకే పరిమితమైన ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ విచారణ..

వరంగల్ క్రైం, ప్రభాతవార్త

మూగజీవాల మరణంతో ఓ కుటుంబం రోడ్డున పడి సుమారు ఏడాది కాలం పూర్తి కావస్తుంది. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన ఉన్నతాధికారుల దగ్గరికి పోయి మొరపెట్టుకున్న విచారణ వైపు ఒక్క అడుగు ముందుకు పడలేదు. సుమారు 400 మూగజీవాలు ఒక్కసారి ఆహుతికి గురి కావడంతో ఓ మధ్యతరగతి కుటుంబ జీవితం అందాకారం అయ్యింది. సివిల్ పంచాయతీ కాదు క్రైమ్ చేసినట్టు కాదు అయినా ఆ కుటుంబం

# ఓటింగ్ శాతం పెంచడానికి నూతన ఒరవడి

### అది పోలింగ్ బూత్ కాదు..,కల్యాణ మండపం

### ఓటర్లను ఆకర్శించిన వర్ధన్నపేట బూత్

హన్మకొండ బ్యూరో.. ఫిబ్రవరి 11(ప్రభాతవార్త)

మునిసిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగగా మార్చాలనే లక్ష ్యంతో వరంగల్ జిల్లా పరిపాలన వినూత్న కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శ్రీకారం చుట్టింది. అక్కడ పోలింగ్ భూతు, కల్యాణ మండపం అనే అనుమానం వచ్చే విదంగా బూత్ లో ఏర్పాటు



2 లో..

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి



16లో...

## 5వ వార్డులో ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే పల్లా

**జనగామ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**



జనగామ పట్టణకేంద్రంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం రోజు పోలింగ్ కొనసాగుతోంది. జనగామ మున్సిపల్ 5వ వార్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కూడా తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల విధులు నిర్వహించిన ఓపీఓలు ధర్నా

**- ఏకశిల బీఈడీ కళాశాల ముందు వందమంది ఓపీఓల బైఠాయింపు**

**- విధులు నిర్వహించిన వారికి రూ.1300 ఇవ్వాల్సిందేనని డిమాండ్**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఓపీఓలకు రూ.1300 ఇవ్వాల్సి ఉండగా భోజన ఖర్చుల కింద రూ.500 కట్‌చేసి మిగతా రూ.800లు ఇవ్వడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా బుధవారం సాయంత్రం ఓపీఓ గుండె కనకయ్య ఆధ్వర్యంలో సుమారు వందమంది ఓపీఓలు జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాల (పోలింగ్ మెటీరియల్ రిసీవింగ్ సెంటర్) వద్ద బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఓపీఓలకు రూ.1300 ఇవ్వాల్సి ఉండగా భోజన ఖర్చుల కింద రూ.500లు కట్‌చేసి మిగతా రూ.800 ఇవ్వడాన్ని వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. విధులు నిర్వహించిన వారికి మొత్తం రూ.1300 ఇవ్వాల్సిందేనని వారు డిమాండ్ చేస్తూ బైఠాయించారు. దీంతో విషయమై జనగామ మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలో ఓపీఓలతో చర్చించడం జరుగుతుందనే సమాచారం. కాగా, జనగామ మున్సిపల్‌కు సంబంధించి ఆరు రూట్స్‌లో పోలింగ్ మెటీరియల్ బాక్స్‌లు ఏకశిల బీఈడీ కళాశాలకు చేరుకున్నాయి.

## ఘనంగా వార్షికోత్సవం





**నర్మెట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి అతి పురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గత ఏడాది గంగం నరసింహారెడ్డి అధ్యక్షతన ఆలయ కమిటీ పునః నిర్మాణం చేపట్టారు. కాగా, బుధవారం పురోహితుల ఆధ్వర్యంలో తొలి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు ఆలయ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, సరిత, సరోజన, ప్రతాపరెడ్డి, ఇంద్రారెడ్డి, సృజన దంపతులు, ప్రజ్ఞాపురం శ్రీధర్ భాగ్యలక్ష్మీ, గణేష్, మహేష్, శేఖర్, అంజయ్య, మురళి, స్వరూప, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, పండితులు పారణంది సతీష్ శర్మ, ప్రయాగ నాగభూషణ శర్మ, పురుషోత్తమ శర్మతో పాటుగా సుమారు 600మంది భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి

**రేగొండ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**



ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మడతపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సిరంగి మల్లికార్జున్ (28) గత ఏడు సంవత్సరాలుగా గ్రామంలో విలేజ్ వెల్ఫేర్ గా గ్రామపంచాయతీలో పనిచేస్తున్నాడు. ఈనెల 4న సాయంత్రం ఐదు గంటలకు గ్రామానికి చెందిన రైతు వ్యవసాయ భూమిలో ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజు వైరు తెగిపోవడంతో ఎల్ సి తీసుకొని సరి చేస్తుండగా ఒక్కసారిగా కరెంటు రావడంతో ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యాడు. 108 ద్వారా గాయాల పాలైన మల్లికార్జున్ ను ఆస్పత్రికి తరలించారు. ఆపరేటర్ ఓదేరు నిర్లక్ష్యంగా తెలిసి తీసుకున్నప్పటికీ కరెంటు సప్లై చేయడంతో మల్లికార్జున్ కు తీవ్ర గాయాల పాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన మల్లికార్జున్ హనుమకొండలోని మార్క్స్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి సిరంగి పుష్పమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేష్ కేసు నంబర్ వచ్చేసి నాకు తెలిపారు. ఆపరేటర్ వదలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన మృతుడికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కొంగరి రాజు అనారోగ్య సమస్యతో మృతిచెందగా బొల్లంఅజయ్ యువసేన ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కల్పగురి హరినాథ్, గంధ ప్రదీప్, మోటమ్ రాఘవేంద్ర, జంగిలి శ్రీను, సనాతలఅశోక్, మల్కాపురం అన్వేష్, లోనేశశిధర్, దుబ్బాక హరీష్, శాతరాశి నరేష్, పేర్ని ప్రసాద్, పేర్ని లెనిన్, మరి కుక్కల నాగరాజు, చెరుకు అజయ్, కాదునూరి శశి, చీమలపాటి నాగరాజ్, దుబ్బాక రాహుల్, లింగారెడ్డి బాలమధు, బాలరాజు గాదే పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్,హెల్ప‌ర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బిఆర్టియూ జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకోజు రజిత మండల అధ్యక్షురాలు ఘనపురం కవిత అన్నారు. 4 లేబర్ కోడ్స్, ఎన్.ఇ.పి. 2020 చట్టాన్ని రద్దు చేయాలని, ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలోనే నిర్వహించాలని, ముఖ్యంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించుటకొరకు రేపు దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెను విజయవంతం చేయడానికి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## స్టేషన్‌ఘన్‌పూర్‌లో ప్రశాంతంగా ప్రారంభమైన పోలింగ్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ఉదయం 7గంటలకు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే ఓటర్లు పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. పోలింగ్‌కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బంది ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌళిక వసతులు కల్పించారు. క్యూలైన్ నిర్వహణ, భద్రతా చర్యలు, త్రాగునీరు ఇతర అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, జనరల్ అబ్జర్వర్ స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ ఘనపూర్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ నిర్వహణను పరిశీలించారు. ఈసందర్భంగాపోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా,




## గీత కార్మికుడిని పరామర్శించిన నమోకుదెబ్బ రమేష్ గౌడ్



**నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు గోడిశాల శ్రీనివాస్ గౌడ్ రోజువారి వృత్తిలో భాగంగా తాడు చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలు జారీ క్రిందికిపడడం వల్ల రెండు కాళ్లకు,తలకు,నడుము భాగం తీవ్ర గాయలయినవి. వెంటనే ఇది గమనించిన తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు వరంగల్ జిల్లా లోని ఎంజిఎం హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ బుధవారం పరామర్శించారు. ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా, బీసీ కార్పొరేషన్ నుండి వచ్చే హాస్పిటల్ ఖర్చులు శ్రీనివాస్ గౌడ్ కు వచ్చే విధంగా చేసి మిమ్ములను ఆదుకుంటామని భరోసా ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింత రాజు గౌడ్, గోడిశాల సంపత్ గౌడ్, గోడిశాల సతీష్ గౌడ్, వేముల విజయ్ గౌడ్, మర్ద సతీష్ గౌడ్, గోడిశాల రాంబాబు గౌడ్, కక్కెర్ల సూరయ్య గౌడ్, గోడిశాల అశోక్ గౌడ్, గాదెగోని శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఖాలను సందర్శించిన ఎంపియుపిఎస్ విద్యార్థులు



**నల్లబెల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ఎంపియుపిఎస్ కొండాపూర్ నల్లబెల్లి పాఠశాల విద్యార్థులు ఇంచార్జ్ హెడ్మాస్టర్ బానోతు కృష్ణ ఆధ్వర్యంలో అటవీ శాఖ వారి సహకారంతో వనదర్శిని కార్యక్రమంలో భాగంగా పాకాల సరస్సును సందర్శించారు. విద్యార్థులు పాకాల అందాలను చూసి చాలా సంతోషంగా గడిపారు. పాఠశాల అధ్యాపక బృందం కందకట్ల నాగరాజు, వేము ప్రవీణ్ విద్యార్థులు అటవీ శాఖ వారు కల్పించిన సౌకర్యాలకు ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారు. అటవీ శాఖ వారు విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని, రవాణా సౌకర్యాన్ని అందించడమే కాకుండా వారి వెంట ఉండి చూపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



శాంతియుతంగా, ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీఓ స్టేషన్‌ఘన్‌పూర్, మున్సిపల్ కమిషనర్, నోడల్ అధికారులు, తహసీల్దార్, మైక్రో అబ్జర్వర్లు, సంబంధితలైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.




# జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు

మహాదేవపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, ఉమ్మడి వరంగల్ మరియు ప్రాథమిక పశువైద్యశాల, మహాదేవపూర్ ఆధ్వర్యంలో బెగులూరు మరియు పెద్దంపేట గ్రామాలలో ఉచిత గర్భకోశ వ్యాధుల నిర్ధారణ మరియు చికిత్స శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడినవి. ఈ శిబిరాలను ఆయా గ్రామాల సర్పంచులు ఆకుల రాజయ్య, బీసుల లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా బెగులూరు గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య మాట్లాడుతూ..పాడి పశువుల ఆరోగ్యం గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ పశువుల ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. పెద్దంపేట గ్రామ సర్పంచ్ బీసుల లావణ్య మాట్లాడుతూ..పశుసంవర్ధక రంగం గ్రామీణ కుటుంబాల జీవనోపాధికి ముఖ్య ఆధారమని పేర్కొన్నారు. గర్భకోశ వ్యాధులపై



అవగాహన పెంపొందించడం ద్వారా పశువుల సంతానోత్పత్తి శాతం మెరుగుపడుతుందని, ఇటువంటి శిబిరాలు నిరంతరం నిర్వహించాలని కోరారు. రైతులు గోపాలమిత్రుల సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి డా. రాజాబాబు మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం అందిస్తున్న పశుసంవర్ధక సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులు ఈదకు (హీట్) వచ్చిన వెంటనే కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా గర్భధారణ శాతం మెరుగుపడుతుందని తెలిపారు. లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించడం వలన మేలు జాతి ఆడ దూడలు పుట్టే అవకాశాలు అధికమవుతాయని, దీని ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆర్థిక లాభాలు కలుగుతాయని వివరించారు. అలాగే పశుగ్రాసాల సాగును ప్రోత్సహించాలని, దూడలకు సమయానికి నట్టల నివారణ మందులు (డెవర్మింగ్) ఇవ్వాలని సూచించారు. గర్భకోశ వ్యాధులపై నిర్వహించే ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పాడి పశువుల ఉత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ శిబిరాలలో బెగులూరు గ్రామంలో 45 పాడి పశువులకు, పెద్దంపేట గ్రామంలో 39 పాడి పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. అవసరమైన పశువులకు ఉచితంగా మందులు అందించడంతో పాటు దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయబడినవన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర పర్యవేక్షకులు ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రులు రాజబాబు, బాణయ్య, మైత్రీ రమేష్, బెగులూరు ఉపసర్పంచ్ చల్లూరి సదానందం, పాడి రైతులు శ్రీపతి, మొండయ్య రమేష్, పోచమల్లు మరియు పెద్దంపేట గ్రామానికి చెందిన రైతులు సాగర్, పోచమల్లు, బుచ్చినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి కాళేశ్వర ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు

### భూపాలపల్లి డిపో మేనేజర్ ఏ. ఇందు

మహాదేవపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల (ఫిబ్రవరి) 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని హనుమకొండ మరియు భూపాలపల్లి నుండి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు భూపాలపల్లి డిపో మేనేజర్ ఏ. ఇందు ఒక ప్రకటనలో తెలిపారు. పెరిగిన ట్రిప్పుల సంఖ్య...ప్రస్తుతం హనుమకొండ – కాళేశ్వరం మరియు భూపాలపల్లి – కాళేశ్వరం మార్గాల్లో రోజుకు సగటున 40 ట్రిప్పులు నడుస్తున్నాయి. అయితే, శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని అంచనా వేస్తూ, అదనంగా ప్రత్యేక బస్సులను కేటాయించారు. ముఖ్యంగా భూపాలపల్లి నుండి ప్రత్యేకంగా 5 బస్సుల ద్వారా అదనంగా 20 ట్రిప్పులను నడపనున్నట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు. భక్తుల రద్దీ ఇంకా పెరిగితే దానికి అనుగుణంగా బస్సుల సంఖ్యను మరింత పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. భక్తులకు విజ్ఞప్తి...మహా శివరాత్రి పుణ్యకాలంలో భక్తులు సురక్షి తంగా, సౌకర్యవంతంగా క్షేత్రానికి చేరుకునేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, భక్తులు ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంప్రదించాల్సిన వివరాలు..బస్సు వేళలు మరియు ఇతర సమాచారం కోసం భక్తులు భూపాలపల్లి బస్ స్టేషన్ ఎంక్వైరీ నెంబర్‌ను 7382854256 సంప్రదించవచ్చునని తెలిపారు.

## ఘనంగా జిల్లా స్థాయి సీఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీలు

కాటారం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



సీఎం కప్ జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలను కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో జిల్లా స్థాయి బాలబాలికల సీనియర్ హ్యాండ్‌బాల్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, ప్రిన్సిపాల్ ఆసనాద మాధవి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ కొన్నబోయిన కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ పోటీలలో సుమారు 250 మంది బాలబాలికల క్రీడాకారులు పాల్గొన్నారు. అలాగే, హ్యాండ్‌బాల్ కోచ్‌లు ఎం. వెంకటేష్, పీ.డి. మహేందర్, పీఈటీ శ్రీనివాస్, వీరన్న, పూర్ణిమ, శ్రీవిద్య, జితేందర్, కార్తీక్, వెంకటేష్‌లు కూడా పాల్గొన్నారు. ఈ వివరాలను భూపాలపల్లి డీవైఎస్ఓ చిర్ర రఘు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ కొన్నబోయిన కుమార్ యాదవ్ తెలిపారు.



## శ్రీశ్రీశ్రీ శివ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

మహాదేవపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శివ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు విశ్వబ్రాహ్మణ పంచవృత్తుల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఆలయ కమిటీలో కొంతమంది సభ్యులు అనివార్య కారణాలతో తప్పుకోవడంతో, వారి స్థానాల్లో కొత్త సభ్యులను చేర్చుతూ కమిటీని పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్‌గా పోలోజు వెంకటేశ్వర్లు ఆచార్యులు, అధ్యక్షుడిగా ఆరెందుల సత్యనారాయణ ఆచార్యులు, గౌరవ అధ్యక్షులుగా చీర్లవంచ దశరథం చారి, ఆరెందుల అంకన్న చారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పూసాల నాగేశ్వర్ చారి, రాగి ప్రభాకర్ చారి, ప్రధాన కార్యదర్శిగా చీర్లవంచ రమేష్ ఆచార్యులు, సహాయ కార్యదర్శిగా కొత్తపల్లి ఆనంద్ చారి, కోశాధికారిగా పూసాల వెంకటేశ్వర్లు చారి, సలహాదారుగా కొత్తపల్లి రామన్న చారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కమిటీ సభ్యులుగా రంగు మహేష్ చారి, వంగల కృష్ణ ప్రసాద్ చారి, రంగు రాజు చారి, ఆరెందుల సందీప్ చారి, ఆరెందుల ప్రసాద్ చారి, మడిపోజు శివ చారి ఎన్నికయ్యారు. విశ్వబ్రాహ్మణ పంచవృత్తుల గ్రామ శాఖ కమిటీ కూడా ఏర్పడింది. అనంతరం విశ్వబ్రాహ్మణ మహాదేవపూర్ పంచవృత్తుల గ్రామ శాఖ కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చీర్లవంచ చంద్రశేఖర్ చారి, ఉపాధ్యక్షులుగా మడిపోజు బ్రహ్మం చారి, ఆరెందుల రమేష్ చారి, బోనాల బాపు చారి, ప్రధాన కార్యదర్శిగా పూసాల లక్ష్మీ నారాయణ చారి, సహాయ కార్యదర్శిగా పోలోజు రమేష్ చారి, కోశాధికారిగా వంగల ప్రసాద్ చారి ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా కొత్తపల్లి రామన్న చారి, ముఖ్య సలహాదారులుగా విజయగిరి దేవేందర్ చారి, ఆరెందుల ప్రసాద్ చారి నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా పోలోజు శ్రవణ్ చారి, ఆరెందుల శ్రీనివాస్ చారి, సుధాకర్ చారి, మనోహర్ చారి, సుదర్శన్ చారి, సత్యనారాయణ చారి, మహేష్ చారి, నాగరాజు చారి, మధుకర్ చారి, ప్రవీణ్ చారి, అభిలా చారి సత్యనారాయణ చారి ఎన్నికయ్యారు. ఆలయ, సంఘ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని, సమావేశంలో పాల్గొన్న సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆలయ, సంఘ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని తీర్మానించారు. విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు గ్రీన్ ఫుడ్ పాఠశాలలో వార్షికోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొననున్న దుద్దిల్ల శ్రీను బాబు

మహాదేవపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గ్రీన్ ఫుడ్ కాన్సెప్ట్ హైస్కూల్‌లో నేడు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు హాజరుకానున్నట్లుమహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించారు. నేడు ఉదయం 09:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను చాటేలా పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఉండనున్నాయి. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మంత్రి శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. అలాగే యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ, మహిళా కాంగ్రెస్ మరియు వివిధ విభాగాల నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అక్బర్ ఖాన్ విజ్ఞప్తి చేశారు.

## జాతీయ ఉత్తమ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ పంతకాని రాజుకు ఘన సన్మానం

మహాదేవపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



జాతీయ స్థాయి 'బెస్ట్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డును గెలుచుకున్న చిన్మయి ఫోటో స్టూడియో అధినేత పంతకాని రాజును మహాదేవపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. బుధవారం మహాదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్ ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఒక గ్రామీణ ప్రాంతానికి చెందిన వ్యక్తి తన నైపుణ్యంతో జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం మహాదేవపూర్ గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. రాజు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ సన్మాన కార్యక్రమంలో వార్డు సభ్యులు పడాల రాజమౌళి, గద్దం స్వామి, మహ్మద్ బిన్ అలీ, అశ్రర్ కురేషి, మరియు చీర్ల వంచ చంద్రశేఖర్ తదితరులు పాల్గొని రాజును అభినందించారు. తన ప్రతిభను గుర్తించి సన్మానించిన పాలకవర్గానికి పంతకాని రాజు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి దేశవ్యాప్త సమ్మెకు ఏఐఎఫ్ డి ఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ మద్దతు

**ఫిబ్రవరి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక కార్పోరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబిజి రాంజీ చట్టం,విత్తన సవరణ బిల్లు, ఎల్బీసీలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గడ్డం నాగార్జున అన్నారు. ఈ రోజు పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఈనెల 12న జరుప తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (తి.నీదీళీ) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కార్మికులు, కర్షకులు, ప్రజాసంఘాలు ఈ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిరక్ష్ల్యం చేయడం వల్ల రానున్న రోజుల్లో దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడే పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి, వికసిద్భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లు 2025 రద్దు చేయాలి, సమానత్వపు యూజీసీ మార్గదర్శకాలు అమలు చేయాలి, కేంద్రం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ సవరించి విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించాలి. ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి దేశవ్యాప్త సమ్మెకు దేశ ప్రజలంతా సంఘీభావం తెలిపి సమ్మెను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు రద్దు చేసే అంతవరకు ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

కాజీపేట్ ఫిబ్రవరి11(ప్రభాత వార్త)



కాజీపేట మండల్ సోమిడి గ్రామానికి చెందితాళ్లపల్లి.అశోక్,శోభ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను 62వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల.జయకర్,కుమ్మరి.రవికుమార్,కుమ్మరి.కిరణ్, టేకులగూడెం కాంగ్రెస్ నాయకులు సోంపల్లి. ఇమ్మానియేల్,మాతంగి.చింటూ ప్రశాంత్, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బీమా చెక్కులు పంపిణీ

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 11 (ప్రభాత వార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ యూనియన్ బ్యాంక్ మేనేజర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ చెక్కులను మృతుల కుటుంబాలకు అందజేశారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు లో ప్రమాద బీమా లను బ్యాంకు ఖాతాదారులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వర్షిత్, రవీందర్ ,బ్యాంక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సి ఎఫ్ ఎల్ సెంటర్ ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 11**

రాయపర్తి మండలము కిష్టాపురం గ్రామంలో వర్ధన్నపేట సి ఎఫ్ ఎల్ సెంటర్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ( నీలిజూ) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయపర్తి ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలత మేడం గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ గారు మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కేవైసీని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కేవైసీ పూర్తయితే ఖాతా యాక్టివ్ గా ఉండి ప్రభుత్వ సబ్సిడీలు మరియు వివిధ సంక్షేమ పథకాలు లబ్ధి నేరుగా ఖాతాలో జమవుతుందని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట సిఎఫ్ఎల్ కౌన్సిలర్ కమలాకర్ మాట్లాడుతూ కేవైసీ అప్డేట్ తో పాటు అనవసరమైన లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్త గా ఉండాలని, ఎవరు కూడా మనీ మ్యూల్ బారిన ఉండాలని కూడా సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గారు, గ్రామ ఉపసర్పంచ్ మరియు గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులుప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

**ఫిబ్రవరి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు వరంగల్ రీజియన్ పరిధిలోని శైవ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మొత్తం 235 ప్రత్యేక బస్సు సర్వీసులు శైవ పుణ్యక్షేత్రాలకు నడపడానికి ఏర్పాటు చేశామని తెలియజేశారు. వాటిలో వేములవాడకు 60 బస్సులు, కాళేశ్వరానికి 50 బస్సులు, కొమరవెల్లికి 40 బస్సులు, అయినవోలుకు 25 బస్సులు, కురివికి 20 బస్సులు, పాలకుర్తికి 25 బస్సులు, రామప్పకు 15 బస్సులు, మరియు గుండంకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయబడ్డావని అన్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం పాలకుర్తి, రామప్ప, కొరివి, మరియు కొమరవెల్లి శైవ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక ఆర్టిసి శిబిరాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు

## అంతర్జాతీయ సెమినార్ కు డివై ఎస్ఓ అశోక్ కుమార్

ప్రభాత వార్తా సుబేదారి:



గోవాలో ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు జరిగే ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ అంతర్జాతీయ సెమినార్ కు హనుమకొండ జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ ఎంపిక య్యారు. కాకతీయ యూ నివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, నిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్ దగ్గర ఫిజికల్ ఎడ్యుకేషన్ లో పీహెచ్ డీ చేస్తున్న అశోక్ కుమార్ గోవాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ లో ఖిది లైఫ్ అండ్ అచీవ్ మెంట్ ఆఫ్ ఠాకూర్ దేవ్ సింగ్ ఖి పై పేపర్ ప్రజెంటేషన్ చేయనున్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ ను గైడ్ డాక్టర్ రవికుమార్, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీ లు, కోచ్ లు అభినందించారు.

## పేద ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం:

"ప్రభాతవార్త సుబేదారి:"



ఎద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్ల భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ్ర, షాదీ ముబారక్ పథకాల ద్వారా కొండంత అండగా నిలుస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. హనుమకొండ గోకుల్ నగర్ లోని అంబేద్కర్ భవన్లో బుధవారం హనుమకొండ మరియు కాజీపేట మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి ్ర, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గారు మొత్తం 159 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1,59,18,444 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆడబిడ్డల వివాహాల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. గతంలో పెళ్లిళ్లు చేయాలంటే పేదలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ పథకం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## బాల్య వివాహాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు

ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిఆత్మకూరు, ప్రభాతవార్త ఫిబ్రవరి 11:బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు షేర్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. బాలికల పుట్టిన తేదీలు మార్పులు చేసి వివాహాలు జరిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిపుట్ట.రవి

కాజీపేట్ ఫిబ్రవరి11(ప్రభాత వార్త)



కాజీపేట మండల్ సోమిడి గ్రామానికి చెందితాళ్లపల్లి.అశోక్,శోభ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీవెంబర్,పుట్ట.రవి,పుట్ట.శ్రీనివాస్, పాస్టర్సోంపల్లి.ఇమ్మానియేల్, ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వీరభద్ర స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి దంపతులు

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 11(ప్రభాత వార్త)**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భద్రకాళి సమేత కొత్తకొండ వీరభద్ర స్వామి వారిని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలికి స్వామివారికి కోడె , కోరమిషం, గుమ్మడికాయతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అర్చకులు స్వామి వారి చిత్రపటం అందజేసి స్వామివారి తీర్థప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజయ్య ,మొగిలిపాలెం రాంబాబు, శ్రవణ్, శ్రీకాంత్, వినయ్ శర్మ, కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, వెంకటస్వామి, భాస్కర్ రెడ్డి , భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ లక్ష్మి,షాదీ,ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

కాజీపేట్ ఫిబ్రవరి11(ప్రభాత వార్త)

వరంగల్ పశ్చిమ,నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు చేయూత అందిస్తున్న పథకాలు కళ్యాణ్ లక్ష్మి ్ర,షాదీ ముబారక్ 159 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని.రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంతన్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ సాయం చేస్తుందని అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ లను నిరుపేదలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, విజయ శ్రీ సయ్యద్ రజాలితో పాటు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,జక్కుల.రవీందర్ యాదవ్ పోతుల శ్రీమన్ మాజీ కార్పొరేటర్ నాగరాజ్ అంబేద్కర్ రాజు అస్మా థైసిన్ క్రాంతి భరత్ పోగుల రాకేష్



# ములుగు వార్త

# ప్రశాంతంగా ముగిసిన ములుగు మున్సిపల్ ఎన్నికలు

**బ్యాలెట్ బాక్సులకు కట్టుదిట్టమైన భద్రత.**
**స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా తనిఖీ చేసిన**
**ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ సూప రింటెండెంట్ సుధీర్ రామనాథ్ కేకన్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.ఎస్పీ స్వయంగా ములుగు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి కేంద్రంలో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఓటింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు రూట్ మొబైల్ పార్టీలు, ఆర్మ్ ఎస్కార్ట్ బలగాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంలో కీలక ప్రాంతాల్లో సాయుధ గార్డులు, రూఫ్‌టాప్ ఆర్మ్ పార్టీలు నియమించి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు 24 గంటల పహారా ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సమగ్ర భద్రతా చర్యల ఫలితంగా ములుగు మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా, శాంతియుత వాతావరణంలో ముగిశాయి.

## దేవా సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ

**క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న డీఈఓ సిద్ధార్థ రెడ్డి.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా దేవా (డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ – దీతినిజాతి) గ్రూపు సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంకి జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బుధవారం వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గద్దం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆహ్వానం మేరకు విచ్చేసిన డీఈఓకు కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం జారీ చేసిన జీఓల ద్వారా లభించాల్సిన రాయితీలు ఆలస్యం కాకుండా సమయానికి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లాలో సంఘం రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ప్రతి సభ్యుడు సభ్యత్వ నమోదు చేసుకుని సంఘ బలోపేతానికి సహకరించాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో దేవా గ్రూపు సంఘం జీఓ. నెం.34 సాధించడం గర్వకారణమని పేర్కొంటూ రాష్ట్ర, జిల్లా కార్యవర్గాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమున, వేలేటి వెంకటేశ్వర్లు, వెంకట్ నరేష్, రఘు, పఠాన్, అస్మా బేగం, బానోతు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల అంకితభావం అభినందనీయం

**కాకులమర్రి.లక్ష్మీనరసింహారావు,**
**బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు.**





**ములుగు ప్రభాత వార్త,** ములుగు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పార్టీ విజయం కోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, పోలింగ్ ఏజెంట్లకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు. ఎండను సైతం లెక్కచేయకుండా, కుటుంబాలను పక్కన పెట్టి పార్టీ కోసం పని చేసిన వారి అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ జెండాను భుజాన వేసుకుని ఇంటింటికీ తిరిగి ఓటర్లను చైతన్యపరిచిన విధానం ప్రశంసనీయం అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ఏజెంట్ల సేవలను ప్రత్యేకంగా గుర్తు చేశారు. కార్యకర్తలు చిందించిన ప్రతి చెమట చుక్క ములుగు పట్టణ అభివృద్ధికి పునాదిగా మారుతుందని చెప్పారు. నాయకులు మారినా పార్టీని కంటికి రెప్పలా కాపాడేది కార్య కర్తలేనని, వారి ప్రేమాభిమానాలే పార్టీకి బలమని లక్ష్మీనరసింహారావు అన్నారు. అభ్యర్థుల గెలుపు కోసం రాత్రింబవళ్లు శ్రమించిన ప్రతి ఒక్కరికీ తాను రుణపడి ఉంటానని తెలిపారు.రానున్న విజయం కార్యకర్తల శ్రమకే అంకితమని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు.

## సూర్య తండాలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము

**జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ.**



**గీసుగొండ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త .** సుగ్గొండ మండలం లోని సూర్యతండ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంను స్థానిక సర్పంచ్ : బానోత్ రాఘవేంద్ర ప్రారంభించారు, ఈ శిబిరానికి ముఖ్య అతిధులుగా జిల్లా పశువైద్య , పశుసంవర్ధక శాఖ అధికారి డా.మజ్జి బాలకృష్ణ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా తమ పశువులకు టీకాలు వేయించు కోవాలని అన్నారు . అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే విధంగా సెక్స్ సార్టెడ్ సెమెన్ అందు బాటులో ఉంది ఈ సదుపాయాలను రైతులు వినియోగించు కోవాలన్నారు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం లో రైతులు పశువుల పాకలు నిర్మించుకోవాలని సూచించారు .జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వాహణాధికారి డాక్టర్ సంపత్ రావు హాజరై ఎదకు వచ్చిన ప్రతిపశువుకు మేలు జాతి వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించు కోవాలన్నారు. స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ . గైని శ్రీనివాస్ కొమ్మాల , డాక్టర్.శ్రీకాంత్ రెడ్డి గీసుగొండ, డాక్టర్, పి.కిరణ్ కుమార్ పి వి సి ఖిలా వరంగల్, గార్లు పశువులకు వైద్య పరీక్షలు చేశారు,ఈ శిబిరంలో 64 పశువులు రాగా 21ఎదకు రాని 26దూడలకు నట్టల నివారణ మందులు 3 గర్భకోశ వ్యాధులు 8 చూడినిర్ధారణ 6 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంనకు పశుగనాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ . యం డి జహంగీర్, ఉప సర్పంచ్ ఆంగోత్ రాధా, గోపాలమిత్రులు,లీడీ ఇస్మాయిల్ , లీడీ.అక్బర్, చందు, గ్రామ వార్డ్ మెంబర్లు,రైతు సోదరులు హాజరైనారు .

## ములుగు మున్సిపాలిటీలో పోలింగ్ శాతం 80.41

**ములుగు ప్రభాత వార్త**

ములుగు కొత్త మున్సిపాల్టీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 20 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 80.41 శాతం పోలింగ్ నమోదైంది. 20 వార్డులలో మొత్తం 13,963 ఓటర్లలో 11,227 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 5,878 మంది మహిళల ఓటర్లు, 5,349 పురుష ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మహాశక్తి

**కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**వార్డు–14 పోలింగ్ కేంద్రంలో ఓటు వినియోగం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు కొత్త మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 14 పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకుని నిర్భయంగా ఓటు వేసి స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు వీల్‌చైర్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ఎన్నికల సంఘం గుర్తించిన 18 గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ సిబ్బందికి చూపించి ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

## వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు ప్రభాతవార్త:**



ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.ఎస్.దివాకర బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ములుగు జిల్లా మున్సిపాలిటీకి మొదటి సారిగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పోలింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్ రావు, ఈడీఎం దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా అంతరాయం

**ములుగు ప్రభాతవార్త:** రేపు అనగా తేది 12.02.2026 గురువారం రోజున విద్యుత్తు మరమ్మత్తులో జరుగుతున్నందున ములుగులోని పరిసర ప్రాంతాలైన పత్తిపల్లి రోడ్డు, మున్సిపల్ ఆఫీసు, రైస్ మిల్లు, హెచ్ పి పెట్రోల్ పంపు వంటి ప్రాంతాలలో ఉదయం 10గం. నుండి మధ్యహనం 2గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని విద్యుత్ అధికారి ఏఈ బి. రవి అన్నారు. కావున విద్యుత్ వినియోగ దారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

# నేడే ముయ్యాలమ్మ తల్లి జాతర

### గొంది వంశీయుల ఇలావేల్పు ముయ్యాలమ్మ తల్లి
### ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెద్ద పండుగ

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర నాగారం గ్రామంలో మేడారం సమ్మక్క తల్లి మేన కోడలైన శ్రీ ముయ్యాలమ్మ తల్లి జాతర నేటి నుండి ప్రారంభం కానుంది.గత 80 సంవత్సరాల నుండి గొంది వంశీయులు ప్రతి రెండేళ్లకోసారి వచ్చే పెద్ద జాతరను గొంది వంశీయుల కుటుంబాలు,కుల పెద్దలు అంతా ఏకమై వారి కుల దైవమైన ముయ్యాలమ్మ జాతరను పసర గ్రామంలో ఎంతో ఘనంగా గొంది వంశీయులు అంగరంగ వైభవంగా జాతరను జరుపుకుంటారు. పసర గ్రామంలో నివసిస్తున్న గొంది వంశీయుల అందరూ కలిసి వారి ఇలవేల్పు అయిన ముయ్యాలమ్మ తల్లి జాతరను గొంది నరసయ్య, ముద్దబోయిన రాము,గొంది రామచందర్,పాయం నారాయణ, మడి సాయిబాబా, గొంది రాజు,కుల పెద్దమనిషి గొంది రామచందర్లు, గొంది పొమ్మయ్య,గొంది ఎర్ర ముయన్న,గొంది కిరణ్,గొంది రాజేష్ ఈ ముఖ్యమైన కుటుంబాల ఆధ్వర్యంలో జాతరను నిర్వహిస్తుంటారు. మీడియాతో ముయ్యాలమ్మ జాతర గొంది వంశీయుల కుల పెద్దమనిషి గొంది రామచందర్ మాట్లాడుతూ, గురువారం ఉదయం వనం తెచ్చే కార్యక్రమం,సాయంత్రం



గుట్ట నుండి అమ్మవారిని తీసుకొని వచ్చి గద్దెపై ప్రతిష్ఠింపజేయడం జరుగుతుందని,13 శుక్రవారం తల్లికి మొక్కులు చెల్లించే కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు.తిరిగి14 న శనివారం తల్లిని వన ప్రవేశం చేయడం జరుగుతుందని వివరించినారు. ముయ్యాలమ్మ జాతర జరిగే సమయాన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన మండల ప్రజల్ని కోరినారు.ఈ కార్యక్రమంలో గొంది వంశీయులు,కుల పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికశాఖ ఐఎన్ టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పడమటింటి శ్రీనివాస్

మంగపేట ఫిబ్రవరి11, ప్రభాతవార్త.



మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన పడమటింటి

శ్రీనివాస్ ని ఐ ఎన్ టీ యూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు, ఐఎన్ టీ యూసీ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బుధవారం మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన బిల్ట్ కార్మికుడు పడమటింటి శ్రీనివాస్ ను బిల్ట్ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన పడమటిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ,యూనియన్,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర పంచాయతి రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది నర్సింహారావు, నిమ్మల రాంబాబు,మేడిపల్లి వెంకటేశ్వర్లు,గోపు మధుకర్ రెడ్డి,గూడూరు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులని కాల రాయొద్దు

### కార్మిక దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెకు మద్దతు.
### గోండ్వాన సంక్షేమ పరిషత్



**వెంకటాపురం ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం సరైన పద్ధతి కాదని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి విమర్శించారు. కార్మికుల సమస్యల పై ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని వాపోయారు.కార్మికుల తమ హక్కులను కోల్పోయే విధంగా చట్టాలను రూపొందిస్తూ,కార్మికులకు కేంద్రం తీరని అన్యాయం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ కొత్త చట్టాలను రూపొందిస్తూ దుర్మార్గమైన ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఏక పక్షంగా వ్యవరిస్తుందని ఎద్దేవా చేశారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా గంట పని వ్యవధి పెంచడం సరైన పద్ధతి కాదని అన్నారు.12 న జరగబోయే కార్మిక దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు గొండ్వాన సంక్షేమ పరిషత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని ప్రకటించారు.

# మల్లంపల్లి టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బత్తినీ సునీల్ ఎన్నిక

మల్లంపల్లి, ప్రభాతవార్త:



మల్లంపల్లి మండల కేంద్రం లో సమ్మక్క-సారక్క టిప్పర్ అసోసియేషన్ సంఘం సభ్యుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో మండల టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బత్తినీ సునీల్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అదే విధంగా ఉపాధ్యక్షుడిగా గుగులోతు శ్రీనివాస్ నాయక్, ట్రెజరీగా కుక్కల సంపత్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల బాలరాజును సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ టిప్పర్ డ్రైవర్లు, యజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. సంఘాన్ని బలోపేతం చేసి సభ్యుల సంక్షేమం కోసం కార్యాచరణ చేపడతామని హామీ ఇచ్చారు. సమావేశంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

### బ్యాలెట్ బాక్స్ లకు భద్రతగా సాయుధ బలగాలు
### స్ట్రాంగ్ రూమ్ భద్రతను స్వయంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ములుగు ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ అధికారి కేకన్ సుధీర్ రామనాథ్ ఐపిఎస్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. స్వయంగా ములుగు పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను భౌతికంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, ప్రతి కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడానికి రూట్ మొబైల్ పార్టీలు మరియు ఆర్మ్డ్ ఎస్కార్ట్ బలగాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంలో ముఖ్య ప్రాంతాల్లో సాయుధ గార్డులు, రూఫ్‌టాప్ ఆర్మ్డ్ పార్టీలు నియమించి 24 గంటల ఓట్ల లెక్కింపు వరకు పహారా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమగ్ర భద్రతా చర్యల ఫలితంగా ములుగు మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా, శాంతియుత వాతావరణంలో పూర్తయ్యాయి అని అన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# కార్మిక సమస్యలు పరిష్కరించాలని జిపి కార్మికుల సమ్మె నోటీస్

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని జిపి కార్మికుల సమస్యల పరిష్కరించాలని అఖిలభారత కార్మిక సంఘాల పిలుపుమేరకు గోవిందరావుపేట ఎంపీడీవో చిలువేరు వరుణ్ కుమార్ కు సమ్మె నోటీసు అందించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ గోవిందరావుపేట మండల నాయకులు గరుగు ఐలయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులు హరిస్తుందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ గురువారం 12వ తారీకు ఉదయం గోవిందరావుపేట తాహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని కార్మికులందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిపి కార్మికులు తహరుద్దీన్, సంపత్ ఒదేలు అశోక్ రవి, సారమ్మ, రవి, రాజు వెంకటేశ్వర్లు ప్రశాంత్ సారయ్య పాల్గొన్నారు

# కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 11:



స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాంబ శివరావు అధ్యక్షతన కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వర ప్రసాద్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి తర్వాత తమ శక్తి సామర్థ్యాల మేరకు, ఆసక్తి గల కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వివిధ రంగాల్లో గల అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో వేణుగోపాల్ రెడ్డి , జ్యోతి మూవీ కుమార్, అంజి బాబు ,రాజమోళి , కెరీర్ గైడెన్స్ ఇంచార్జ్ బానోతు సూర్య స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ అలాగే పాఠశాల ఉపాధ్యాయులు సుమన్ శ్రావణ్ కుమార్ సమ్మయ్య నాగరాజు మాధురి ,రమాదేవి శశి రాజ్ కుమార్ తదితరులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య.

### కమలాపురం గ్రామ శివారులో ఘటన.



**మంగపేట ఫిబ్రవరి11, ప్రభాత వార్త.** మంగపేట గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి కుమారుడు అజయ్ కుమార్(24), బుధవారం మ ద్యానం కమలాపురం గ్రామ శివారు కట్టపై ఉరి పెట్టుకొని మరణించడం జరిగింది. గత 6నెలల క్రితం సంధ్యారాణి తో వివాహం జరిగింది. అని అతని ఇంటిలో గొడవలు జరగడంతో మనస్తపానికి గురై ఉరి వేసుకుని ఆత్మచేసుకున్నట్లు ఎస్.ఐ సురేష్ తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# జెడ్‌పిహెచ్ఎస్ దేవునూరులో స్వయం పాలన దినోత్సవం

**ధర్మసాగర్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని జెడ్‌పిహెచ్ఎస్ దేవునూరు పాఠశాలలో బుధవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల పరిపాలన బాధ్యతలను స్వీకరించి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాధికారుల పాత్రలను సమర్థంగా పోషించారు. విద్యార్థిని రిజ్వానా జిల్లా విద్యాధికారిగా నందిని ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు సునంద మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ సమాజంలో మంచి చెడులు రెండూ ఉంటాయని హంస పాలు నీళ్ల కలిసినప్పుడు పాలను మాత్రమే స్వీకరించి నీటిని వదిలివేసినట్లుగా విద్యార్థులు మంచిని గ్రహించి చెడును వదిలిపెట్టాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున క్రమబద్ధమైన పాఠ్యాభ్యాసం చేయాలని సమయపాలన



పాటించాలని మార్గదర్శనం చేశారు. స్వయం పాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి ఉత్తమంగా నిర్వహించిన బెస్ట్ విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ యోగిత ప్రీతి సత్యనారాయణ రెడ్డి శర్మ భాస్కర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల బైక్ ర్యాలీ బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

**4 లేబర్ కోడులను రద్దు చేయాలి రేపటి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి**

ఫిబ్రవరి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం2025, విబి జిరామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎలసిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో హనుమకొండ జిల్లాలోని కార్మికవర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ కోరారు.. ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, బిఆర్టియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, ఎఐసిటియు, సంఘాల ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ లోని వేయి స్తంభాల గుడి నుండి చౌరస్తా, పోలీస్ హెడ్ క్వార్టర్స్, నక్కలగుట్ట, అదాలత్, కలెక్టరేట్, ఫాతిమా నగర్, మీదుగా కాజీపేట రైల్వే స్టేషన్ వరకి భారీ ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు.. దారి పొడుగునా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సమ్మెను జయప్రదం చేయండి, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలంటూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని, కార్మికుల్ని నిరాయుధులను చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారు పళ్ళెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైంది. అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది. ఈ బైక్ ర్యాలీలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, బిఆర్టియు కన్వీనర్ నాయిని రవి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు మంద భద్రయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు రాజేందర్, బొట్ల చక్రపాణి, మెట్టు రవి, బి మహేష్, బి సంపత్ కారు ఉపేందర్ లతోపాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ధర్మసాగర్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త )**



:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ గట్టు మల్లికార్జున స్వామివారి ఆలయ అర్చకులు మహేశ్ శర్మ జూనియర్ అసిస్టెంట్ సాంబరాజు ఇట్టబోయిన సంపత్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల విశిష్టతను వివరించి మహాశివరాత్రి రోజున స్వామివారి దర్శనం చేసి భక్తులకు ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే గారిని కోరారు. భక్తుల సమక్షంలో ఈ నెల 15వ తేదీన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య పరీక్షలు తప్పనిసరి

**శాయంపేట, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వైద్యాధికారులు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని, అలాగే తగ్గుతున్న అమ్మాయిల జననాల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని గర్భస్రావాలపై సమగ్ర విశ్లేషణ చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ ఎ. అప్పయ్య ఆదేశించారు. బుధవారం ఆయన శాయంపేట పీహెచ్సీ పరిధిలోని నేరేడుపల్లి, ప్రగతి సింగారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా-శిశు సంక్షేమ రికార్డులను పరిశీలించారు. నేరేడుపల్లిలో నమోదు చేయాల్సిన గర్భిణుల్లో కొందరు నమోదు కాలేదని గుర్తించారు. ప్రగతి సింగారంలో టీకాల నమోదు సరిగా ఉన్నట్లు తెలిపారు. అక్కడి అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పోషకాహార లోపంతో ఉన్న చిన్నారుల వివరాలు తెలుసుకున్నారు. తర్వాత శాయంపేట పీహెచ్సీలో మందులు, వ్యాక్సిన్ల లభ్యత, ప్రసవాలు, గర్భస్రావాల గణాంకాలను సమీక్షి ంచారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఆర్బిఎస్కె బృందాల వైద్య పరీక్షల అమలును పరిశీలించారు. కొన్ని పాఠశాలల్లో పరీక్షలు జరిగినప్పటికీ రిజిస్టర్లలో నమోదు చేయలేదని గుర్తించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని, గర్భస్రావాల అంశంపై తగిన విశ్లేషణ చేసి లింగ వివక్షతపై దంపతులకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ వినోద్, డాక్టర్ విద్యా శ్రీ, హెల్త్ సిబ్బంది కే సంపత్, విప్లవ కుమార్, శోభ, భద్రయ్య సీతారాం నాయక్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా అరికట్టాలి

**శాయంపేట, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)**



శాయంపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏహెచ్టి అధికారి జె. శ్యాంసుందర్ (సీఐ) హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు, డబ్బులు లేదా బహుమతుల పేరుతో ఆడపిల్లలను ఎలా మభ్యపెడతారో వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై జాగ్రత్తలు తెలియజేశారు... కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజనీ, ఎంపీడీఓ ఫణి చంద్ర, యంగిస్తాన్ ఫౌండేషన్ అమృత, మై ఛాయిస్ ఫౌండేషన్ మహంతి, భరోసా అండ్ షీ టీం సుమలత తదితరులు పాల్గొన్నారు

# పోతు సునీల్ కు అంతర్జాతీయ ఉత్తమ ఫీల్డ్ ఫెసిలిటర్ అవార్డు

**శాయంపేట, ఫిబ్రవరి 11, (ప్రభాత వార్త)**



శాయంపేట క్లస్టర్‌లో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్-బీసీఐ, ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేస్తున్న పోతు సునీల్ ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ఫీల్డ్ ఫెసిలిటర్ అవార్డును అందుకున్నారు. మహిళా సాధికారిత దిశగా ఆయన చేసిన విశేష సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేయడం జరిగింది. శాయంపేటకు అంతర్జాతీయ వేదికపై ఈ గుర్తింపు రావడంతో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులు, మహిళా సంఘాలతో సమన్వయం చేస్తూ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన సునీల్ సేవలు ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ అధికారులు, బెటర్ కాటన్ ఇనిషియేటివ్‌కు చెందిన 13 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. అవార్డు అందుకోవడం శాయంపేట ప్రాంతానికి గర్వకారణమని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# స్నేహితుని కుటుంబానికి చేయూత

**.శాయంపేట, ఫిబ్రవరి 11, ( ప్రభాత వార్త)**



శాయంపేట మండల కేంద్రానికి చెందిన బాసని సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సాంబయ్య తో పాటు 198283 పదవ తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు బుధవారం సాం బయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాంబయ్య కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వలుప దాసి రమేష్, వినుకొండ శంకరాచారి, దుబాసి రవీందర్, శ్రీరామోజు జయప్రకాష్, పసునూటి ప్రకాష్, బూర ఈశ్వరయ్య, రేణుకుంట్ల ఐలయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

**మధిర ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు రాష్ట్ర బిజెపి కోశాధికారి దేవకి వాసుదేవరావు, మధిర ఇంచార్జి కపిలవాయి రవీందర్ నివాళులర్పించారు. బుధవారం ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా మధిరలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూపండిట్ దీనదయాళ్ ఉపాధ్యారాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్దాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో ఖచంద్రగుప్త మోర్యఖి నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారన్నారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారన్నారు. దానిని స్వీకరించాలని ఆయన కోరుకున్నారనీ, కానీ అది భారతీయ అవసరాలకు తగినట్లుగా ఉండాలని చెప్పేవారన్నారు

# కాలనీ కి కావాలనే నీటి ని నిలిపివేశారు

**20 ఏండ్లకు పైగా జీవనం**
**సాగిస్తున్న కాలనీ వాసులు**
**25 రోజులుగా నీరు నిలిపివేయడంతో**
**అలమటిస్తున్న కాలనీ**
**మాడ వీధుల కోసం మా కడుపులు**
**కాలుస్తున్న ప్రభుత్వం**
**ప్రత్యామ్నాయం చూపకుండానే**
**వెళ్ళగొట్టే ప్రయత్నం**
**ఆందోళన చెందుతున్న**
**చెరబండరాజు కాలనీ వాసులు**

వరంగల్ సిటి ఫిబ్రవరి11 ప్రభాతవార్త

వరంగల్ భద్రకాళీ ఆలయం అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 54 కోట్ల నిధుల తో మాడ వీధుల నిర్మాణం,విస్తరణ పనులు చేపట్టిన విషయం తెలిసిందే.భద్రకాళీ ఆలయం చుట్టూ 830 మీటర్ల కు మేర విస్తరణ



పనుల తో చెరబండరాజు కాలనీ కి ముప్పు వాటిల్లిందని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు.మాడ వీధుల నిర్మాణం,విస్తరణ పేరు తో మా కడుపులు కాలుస్తున్నారని మండి పడుతున్నారు.దాదాపు 20 ఏండ్లకు పైగా 40 కుటుంబాలు దాకా ఇక్కడే జీవినం సాగిస్తున్నామని అన్నారు.కావాలనే 25 రోజులుగా మిషన్ భగిరథ నీటి ని నిలిపి వేసి కాలనీ లో పెద్దలు,చిన్న పిల్లలు దాహం తో ఆలమిటేంచాలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక్కడ నుంచి వెళ్ళే ప్రసక్తే లేదని, రెక్కల కష్టం చేసి పైసా పైసా కూడా పెట్టి బండలు కొట్టి ఇండ్లు నిర్మించుకున్నామని అన్నారు.దేవాలయం విస్తరణ అభివృద్ధి పనుల పేరు తో మా బతుకులు ఆగం చేయడం కరెక్ట్ కాదని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. చెరబండరాజు కాలనీ లో జరుగుతున్న మంచి నీటి నిలిపి వేసిన విషయం పై కాలనీ పెద్దలు,మహిళలు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని,ప్రభుత్వ అధికారుల ను కలిసి మొర పెట్టుకున్నా లాభం లేదని తెలిపారు.ఏలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా చెరబండరాజు కాలనీ ని వెళ్ళగొట్టేందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు,ప్రతి ఒక్కరూ సిద్దమైయ్యారని వ్యక్తం చేశారు.పొమ్మనలేక పొగ పెట్టి బలవంతం గా వెళ్ళగొట్టాలని చూస్తే చావడానికైనా సిద్దమని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదని కాలనీ వాసులు స్పష్టం చేస్తున్నారు.

**కావాలనే నీటి నిలిపివేశారు**

చెరబండరాజు కాలనీ కి కావాలనే 25 రోజులుగా నీరు నిలిపి వేశారు.దాహం తో అలమటిస్తున్న కాలనీ వాసులు బుదవారం రోజున గేట్ వాల్ ఓపెన్ చేయడం తో నల్లాల ద్వారా నీరు పట్టుకున్నామన్నారు. ఇన్ని రోజులు బల్దియా అధికారులు మీ కాలనీ కి వచ్చే పైపు లైన్ మరమత్తులు కారణం గా నీరు నిలిపి వేశామని తప్పుడు సమాచారం ఇచ్చారు.కాలనీ వారు గేట్ వాల్ తీసుడు తో మంచి నీరు ఏలా వచ్చాయన్నారు.మా కాలనీ పై కక్ష య కట్టిన ప్రతి ఒక్కరి పై సంబంధిత కార్యాలయం లో ఫిర్యాదు చేసి న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు

**ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర**
**అధ్యక్షులు ఈసం పెళ్లి సంజీవ**

వరంగల్ సిటి ఫిబ్రవరి11 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో ఆటో కార్మికులు పాల్గొనాలని మన తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈసంపెళ్ళి సంజీవ పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.నూతన కార్మిక చట్టాల కారణంగా కార్మికులు వారి కనీస



హక్కులను కోల్పోతున్నారని అన్నారు పనికి తగ్గ వేతనం, సెలవులు,నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని వివరించారు.కార్మికుల హక్కుల కోసం అన్ని సంఘాలు ఏకమై కేంద్రంపై పోరాడుదామని పిలుపునిచ్చారు.ఎంజిఎం సెంటర్ లో మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మడికొండ బాబు హనుమకొండ జిల్లా అధ్యక్షులు కలకోట్ల జయరాం,వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్,నాయకులు జను అనిల్,బండెల రాజు బండెల కళ్యాణ వర్ధన్, ఆమంచ మల్లయ్య,పెద్ది రమేష్,రైతు నరేందర్, బానోతు ఈశ్వర్,బోరిగం రాజు,ఆలేటి రజనీకాంత్ చిట్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పలుక ,బల్పం లేకుండా అమ్మలకు,బొమ్మలతో అక్షరాభ్యాసం

గీసుగొండ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( సెర్ప్ )ఆధ్వర్యంలోగీసుగొండ మండలంలో నిరక్షరాస్యులైన మహిళా సంఘాల సభ్యులకు "అమ్మకు అక్షరమాల" అనే కార్య క్రమాన్ని చేపట్టి గ్రామ సంఘాల వివోఏలు,ప్రతినిధులు, వాలంటీర్ల ను సమన్వయం చేస్తూ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు విశేష కృషి చేస్తున్నారు, ఈ సందర్భంగా ఖిఅడల్ట్ ఎడ్యుకేషన్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ పి రమేష్ రెడ్డి , కొనాయమాకుల, మరియపురం, గ్రామాలను సందర్శించి అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచడం జరిగింది.అభ్యాసకులతో డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూఈ కార్యక్రమంలో బొమ్మలను గుర్తుపట్టడం ద్వారా అక్షరాలను గుర్తుంచుకునే పద్ధతి ద్వారా పాఠ్యపుస్తకాన్ని రూపకల్పన చేయడం జరిగిందని, అక్షరాలను అంకెలను ఎటువంటి పలుక బల్పం లేకుండానే మీరు సులభంగా బొమ్మలను గుర్తుపట్టి అక్షరాలను అంకెలను నేర్చుకోవచ్చని అన్నారు. ఈ



విధానము ద్వారా 90 రోజులలో అభ్యాసకులు పూర్తిగా రాయడం, చదవడం నేర్చుకుంటారని, దీనికి సెర్ప్ సిబ్బంది ఏపీఎం,సీసీల సహకారంతో వాలంటీర్లను అభ్యాసకులకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .ప్రతి గ్రామ సంఘంలో 60 మందిని గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీని ద్వారా నిరక్ష రాస్యులైన మహిళలందరు చదువు నేర్చుకోవచ్చని అన్నారు. మండల ప్రాజెక్టు మేనేజర్ ఖిముక్కెర ఈశ్వర్ఖిమాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మరిన్ని అద్భుత ఫలితాలు రావడానికి ప్రతి ఇంట్లో ఉన్న విద్యార్థిని, విద్యార్థులు చదువురాని తమ తల్లిదండ్రులకు వారేస్వయంగా అమ్మకు అక్షరమాల పాఠ్యాంశాల ద్వారా చదువు నేర్పించినచో అనుకున్న లక్ష్యాన్ని తొందరగా నెరవేర్చుకోవచ్చని అన్నారు.ఈ బృహత్తర కార్యక్రమములో పాలుపంచుకోవడానికి వాలంటీర్ గా పేరు నమోదు చేసుకొవాలని కోరారు. సీఈఓ దివ్య దేవరాజన్ , జిల్లా సీఈవో, (డి ఆర్ డి ఓ) రామ్ రెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ఎంతగానో కృషి చేస్తున్నారని, ఒక పైలెట్ ప్రాజెక్టుగా మహిళా సంఘ సభ్యులందరికీ అక్షరాలను నేర్పించడం ద్వారా మరో అద్భుత విజయాన్ని గీసుగొండ నుండి అందించడానికి కంకణం కట్టుకున్నారని గ్రామ సంఘం వి ఓ ఏ లు, వివో ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు దీక్షతో పని చేయాల్సి న అవసరం ఉన్నదని ఏపిఎం ఈశ్వర్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు సురేశ్, నర్స య్య, శ్రీలత సమైక్య ఓబి కొమ్మాలలో రాధిక, గీసుగొండ లో శారద, కొనాయమాకులలో శిల్ప, గ్రామాలలోని వివోఏలు కిరణ్, సాంబరాజు, జ్యోతి, సరస్వతి, రమ, గ్రామాలలోని అభ్యాసకులు పాల్గొన్నారు.




## సమాచార హక్కు రక్షణ చట్టం డైరీ ఆవిష్కరించిన ఐ అండ్ పి ర్ కమిషనర్

వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



సమాచార హక్కు రక్షణ చట్టం డైరీని ఐ అండ్ పి ర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక ఐఏఎస్ ఆవిష్కరించారు. మంగళవారం సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 డైరీని అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం గురించి అవగాహన సదస్సు లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి సామాన్యునికి సహచార హక్కుల గురించి తెలుసుకోవడం అత్యంత ఆవశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెట్టబోయిన విద్యాసాగర్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ ఎద్దు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పు క్రీడలో బంగారు పతకం సాధించిన రంజిత్ దత్త

గీసుగొండ ప్రభాతవార్త



సీఎం కప్ జిల్లాస్థాయి స్కేటింగ్ క్రీడలో అండర్ 14 లో పాల్గొని ప్రతిభ చాటి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థి కొత్తపెల్లి రంజిత్.ఈ విద్యార్థి వరంగల్ లోని 16 వ డివిజన్ ధర్మారం గ్రామం. ఈ విద్యార్థి ఉమా ప్రభాకర్ల పెద్ద కుమారుడు శ్రీ చైతన్య హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు.ఇతనికి చిన్నప్పటి నుండి స్కేటింగ్ క్రీడపై అత్యధిక మక్కువ ఉండేది. ఆ ఇష్టమే ఈరోజు జిల్లాస్థా యి క్రీడలో ప్రథమ బహుమతి పొంది బంగారు పతకాన్ని కైవసం చేసుకోవడానికి దోహద పడింది.ఈ పథకాన్ని డి.ఎస్.డి.ఓ అనిల్ కుమార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.తదుపరి 20 , 21 , 22 తేదీలలో హైదరాబాద్ సరూర్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ క్రీడలో పాల్గొనడానికి ఎంపికయ్యాడు. అందుకు గాను పాఠశాల యాజమాన్యం, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

## సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకుడు

మహాముత్తారం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో బుధవారం వేల్పుల కమల సంవత్స రిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేల్పుల కమల సంవత్స రిక కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వార్డ్ మెంబర్ ఏనుగు మోనిక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లావ్యాప్తంగా మున్సిపోల్ 80.66శాతం నమోదు

**- జనగామ 79.06శాతం పోలింగ్ నమోదు**
**- స్టేషన్‌ఘన్‌పూర్ 84.47శాతం పోలింగ్ నమోదు**
**- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలపోలింగ్ ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం



80.66శాతం పోలింగ్ నమోదు కాగా, జనగామ మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ 79.06శాతం నమోదు అయ్యిందని, అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ 84.47శాతం నమోదు అయినట్లు తెలిపారు. జనగామ జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా వ్యాప్తంగా రెండు మున్సిపల్ కేంద్రాలలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 48వార్డులకు 102పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, అందులో మొత్తం 62,595మంది ఓటర్లకు గాను 30,271మంది పురుష ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోగా, 32,314మంది మహిళా ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోగా 10మంది ఇతరులు ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. కాగా, ఉదయం 9గంటలకు 6,627ఓట్లతో 10.59శాతం పోలింగ్ నమోదు కాగా, 11గంటలకు 17,855ఓట్లతో 28.52శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట వరకు 31,003ఓట్లతో 49.53శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 3గంటల వరకు 42,426ఓట్లతో 67.78శాతం పోలింగ్ నమోదు



కాగా, పోలింగ్ పూర్తి సమయం వరకు మొత్తం 50,491మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా అందులో 24,534మంది పురుష ఓటర్లు, 25,947మంది మహిళా ఓటర్లు ఓటు వినియోగించుకోగా మొత్తం 80.66శాతం పోలింగ్ నమోదు అయినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు.

**- జనగామ మున్సిపోల్ 79.06శాతం నమోదు..:**

జనగామ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 30వార్డులకు గాను 66పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేయగా మొత్తం 44,045ఓటర్లకుగాను



అందులో 21,358మంది పురుష ఓటర్లు ఉండగా, 22,678మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇందులో ఉదయం 9గంటలకు 4,489ఓట్లతో 10.19శాతం పోలింగ్ నమోదు కాగా, 11గంటలకు 11,674ఓట్లతో 26.59శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట వరకు 20,545ఓట్లతో 46.65శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 3గంటల వరకు 28,674ఓట్లతో 65.10శాతం పోలింగ్ నమోదు కాగా, పోలింగ్ పూర్తి సమయం వరకు మొత్తం 34,821మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా అందులో 16,914మంది పురుష ఓటర్లు, 17,898మంది మహిళా ఓటర్లు ఓటు వినియోగించుకోగా మొత్తం 79.06శాతం పోలింగ్ నమోదు అయ్యిందని జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.

**- స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపోల్‌లో 84.47శాతం నమోదు..:**

స్టేషన్‌ఘన్‌ఫూర్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 18వార్డులకు గాను 36పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేయగా మొత్తం 18,550ఓటర్లకుగాను అందులో 8,913మంది పురుష ఓటర్లు ఉండగా, 9,636మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇందులో ఉదయం 9గంటలకు 18,550ఓట్లతో 11.53శాతం పోలింగ్ నమోదు





కాగా, 11గంటలకు 6,181ఓట్లతో 33.32శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట వరకు 10,458ఓట్లతో 56.38శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 3గంటల వరకు 13,752ఓట్లతో 74.13శాతం పోలింగ్ నమోదు కాగా, పోలింగ్ పూర్తి సమయం వరకు మొత్తం 15,670మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా అందులో 7,620మంది పురుష ఓటర్లు, 8,049మంది మహిళా ఓటర్లు ఓటు వినియోగించుకోగా మొత్తం 84.47శాతం పోలింగ్ నమోదు అయినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు.

జనగామ జిల్లా వ్యాప్తంగా రెండు మున్సిపల్ కేంద్రాలలో నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలియచేశారు. ఎన్నికల విధులను ప్రతీ ఒక్కరు సమర్థవంతంగా నిర్వహించారని, మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారన్నారు. ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ధన్యవాదాలు తెలియచేశారు.

# ఒకవైపు విధి నిర్వహణ.. మరోవైపు మాతృమూర్తిగా బాధ్యత

**- వృత్తిధర్మాన్ని, మాతృత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న మహిళాకానిస్టేబుల్**
**- నర్మెటలో అందరి ప్రశంసలు అందుకుంటున్న తేజావత్ దివ్య**

నర్మెట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు అని నిరూపిస్తూ, అటు కఠినమైన పోలీసు విధి నిర్వహణలోనూ, ఇటు మాతృమూర్తిగా కుటుంబ బాధ్యతల్లోనూ నర్మెట్ట పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ తేజావత్ దివ్య అందరికీ ఆదర్శంగా



నిలుస్తున్నారు. సాధారణంగా పోలీసుఉద్యోగం అంటేనే సమయపాలన లేని విధులు, నిత్యం శాంతిభద్రతల పరిరక్షణలో ఒత్తిడితో కూడుకున్నపని. ఇలాంటి క్లిష్టమైన వృత్తిలో ఉంటూనే, దివ్య తనబిడ్డ పట్ల మాతృధర్మాన్ని ఏమాత్రం విస్మరించలేదు. ఖాకీ దుస్తుల్లో సమాజ రక్షణ కోసం బాధ్యతలు నిర్వర్తిస్తూనే, తన చంటిబిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూ "మేటి తల్లి"గా, "సమర్థవంతమైన పోలీస్"గా రెండు పాత్రలను సమన్వయం చేసుకుంటున్న తీరు నిజంగా అభినందనీయం.

నర్మెట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఆమె, తన వ్యక్తిగత ఇబ్బందులను పక్కనపెట్టి, వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తున్నారు. ఒకచేత్తో శాంతి భద్రతలరక్షణ, మరో చేత్తో బిడ్డ పెంపకం సాగిస్తూ నేటి మహిళా లోకానికి ఆమె ఒక స్ఫూర్తిగా నిలిచారు.

ఆమె అంకితభావాన్ని చూసి తోటి సిబ్బంది, స్థానిక ప్రజలు, ఉన్నతాధికారులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. "అమ్మ మనసు.. పోలీసు బాధ్యత" రెండూ కలగలిసిన దివ్య లాంటి మహిళా ఉద్యోగులు సమాజానికి గర్వకారణం.

# పల్లెప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దుతా

**- సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్**

కొడకండ్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

కొడకండ్ల మండలకేంద్రంలోని పల్లెప్రకృతి వనంను పచ్చటిచెట్లు, పూలమొక్కలతో అందంగా తీర్చిదిద్దుతామని కొడకండ్ల గ్రామసర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్‌నాయక్‌తో కలిసి పల్లెప్రగతి వనంను ఆమె బుధవారం సందర్శించారు. మొక్కల పెంపకంను ఇక్కడ నీటి సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు ప్రత్యేక పైప్‌లైన్ పనులను, ప్రజలు సేదతీరేందుకు వచ్చినపుడు కావలసిన కనీస సౌకర్యాలను స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సహకారంతో మెరుగు పరుస్తామని, ఇంకా కావలసిన పూలమొక్కలను నాటిస్తామని, ఇక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా పరిసరాల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు పల్లె ప్రకృతి వనంను సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేస్తామని వనంను సందర్శకులు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అందె అరుణకుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామ వార్త



# వందశాతం ఓటింగ్ లక్ష్యం

**- ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



జనగామ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :





మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఎన్నికల అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియని బుధవారం కలెక్టర్ జనగామలోని పలు పోలింగ్‌స్టేషన్‌లను పరిశీలించారు. సేయింట్ మేరీస్, ఏబీవీ హైస్కూల్, జూనియర్ కాలేజ్, ధర్మకంచలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. పోలీస్ బందోబస్తు, ఓటర్లకి ఏర్పాటు చేసిన సౌకర్యాలు, మెడికల్ సదుపాయాలు మొదలగు అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలను ఇచ్చారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

**- వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలన..:**

కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ ద్వారా జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పరిశీలించారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు

జనగామ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :





జనగామ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, డాక్టర్ సయ్యద్ అమ్రిన్ దంపతులు జిల్లాకేంద్రంలోని సెయింట్ మెరీస్ స్కూల్‌లో తమ ఓటుహక్కును ఉపయోగించుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలవద్ద తాగునీరు, ర్యాంపులు, వీల్‌చైర్లు తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగుతోందని అన్నారు. పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5గంటల వరకు కొనసాగనుందని, అర్హులైన ప్రతీఓటరు ఆలస్యం చేయకుండా పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పిలుపునిచ్చారు.




# ప్రజాస్వామ్య పండుగకు పచ్చని అలంకారం

నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మునిసిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగగా మార్చాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లా పరిపాలన వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచడంతో పాటు ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన హరిత, పర్యావరణ హిత పోలింగ్ స్టేషన్ ను బుధవారం నర్సంపేట పట్టణంలో కలెక్టర్ స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు హరిత పోలింగ్ కేంద్రాలు, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, శానిటేషన్ అంశాలతో ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు నర్సంపేట పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో



హరిత పోలింగ్ స్టేషన్, బొందబడి ప్రభుత్వ పాఠశాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిత్యావసర వస్తువుల తయారీ ప్రదర్శనలు ఏర్పాటు చేసి, పునర్వినియోగ ప్రాధాన్యతను చాటి చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని వివరించే సందేశాలు ప్రజల్లో చైతన్యం రేకెత్తించాయి. ఈ ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా ఓటింగ్ ప్రక్రియను మరింత ఆహ్లాదకరంగా, బాధ్యతాయుతంగా మార్చడమే కాకుండా పోలింగ్ శాతాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఓటు



ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు, మన భవిష్యత్తు పట్ల మన బాధ్యత కూడా అని ఆమె అన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వల్ల వోటింగ్ శాతం పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవో పోలం ఉమారాణి, జిల్లా నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, తహశీల్దార్ రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## -పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుదవారం నర్సంపేటలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపాలిటీ పరిధిలో 40968 ఓటర్లు ఉండగా 30 వార్డులుగా విభజించారు. పోలింగ్ సమయం



ముగిసే సరికి 34908 ఓట్లు పోలయ్యాయి. 85.21 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. 30 వార్డులలో మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి



పార్టీల అభ్యర్థులు బరిలో నిలవగా మరికొన్ని వార్డులలో స్వతంత్ర్య అభ్యర్థులు పోటీ చేశారు. హోరాహోరిగా ఎన్నికల పోరు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముగిశాయి. జిల్లా కలెక్టర్ సత్యశారదదేవితో పాటు అడీషనల్ కలెక్టర్, స్థానిక ఆర్డీవో ఉమారాణి, ఇతర అధికారులు పలు వార్డులలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. సుమారు 200 మంది పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన గ్రీన్ ఓటిర్ విధానం ఓటర్లను ఎంతో ఆకట్టుకుంది. కలెక్టర్ సైతం గ్రీన్ ఓటింగ్ అవర్నెస్‌పై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సులను పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. 13న ఓట్ల లెక్కింపు ఉన్నందున అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సులలో పదిలంగా ఉంది.



ఇదిలా ఉంటే గెలుపుపై అభ్యర్థులు ఎవరికి వారే దీమా వ్యక్తం చేస్తున్నారు. 30 వార్డులలో అధికంగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని చైర్మన్ పదవి దక్కించుకుంటుందని ఇప్పటికే పలు సర్వేలు చెబుతున్నాయి. ఏదేమైనప్పటికి విజయం ఎవరిని వరిస్తుందో మరికొన్ని గంటలు వేచి చూడాల్సిందే.

## సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



రాభోయే వేసవి కాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ జిల్లా అదికారి డా. రవీందర్‌నాయక్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుదవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో చేయాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది క్యాన్సర్, టీబీ, బీపీ, షుగర్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. రోజు ఎంతో మంది ఓపీ చూస్తున్నారో నమోదు చేయాలన్నారు. జన ఆరోగ్య సమితిసమావేశాలు జరుగుతున్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మన చుట్టు ఉన్న సరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మనం తినే ఆహార అలవాట్లను మార్చుకోవాలన్నారు. తేలికపాటి వ్యాయామాలు చేస్తే ఆరోగ్యవంతంగా ఉంటామన్నారు. మత్తు పదార్థాలు సేవిస్తే అనారోగ్యానికి గురువుతామనానరు. ఈ కార్యక్రమంలో డా. కిరణ్‌రాజ్, హెచ్ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్టాఫ్ నర్సు గోపి, ఎల్టీ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జనరల్ అబ్జర్వర్ కే. శివకుమార్ నాయుడు నర్సంపేటలో ఏర్పాటు చేసిన పర్యావరణ హిత మోడల్ పోలింగ్ స్టేషన్ మరియు గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లను బుధవారం సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లు, సౌకర్యాలు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఓటర్లకు అందిస్తున్న సౌకర్యాలు, పారదర్శకత, భద్రతా చర్యలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లో చేపట్టిన పర్యావరణహిత చర్యలు, పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను ఆయన అభినందించారు. మోడల్ పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, ప్రత్యేక ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట ఆర్డీవో పోలం ఉమారాణి, జీఎం ఇండస్ట్రియల్ నరసింహామూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

## కొండచిలువ హతం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



ఉపాధి కూలీలు కొండచిలువలు చంపిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బుధవారం నెలకొంది. రోజు మాదిరిగానే గ్రామ సమీపంలో కూలీలు ఉపాధి హామీ పనులు చేపట్ట సాగారు. ఈ క్రమంలో పనులు చేస్తున్న చోట కూలీలకు కొండచిలువ పాము దాంతో ఎక్కడ ప్రాణాపాయం జరుగుతుందోనని వెంటనే అప్రమత్తమైన కూలీలు హతమార్చారు. కాగా గ్రామ పరిసర ప్రాంతాల్లో కొండచిలువ కనిపించడం పట్ల సమీప రైతులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన పాత్రికేయులు



నల్లబెల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నర్సంపేట ఆర్సి ఇన్చార్జి పోడేటి అశోక్ తల్లి సారమ్మ (80)అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట డివిజన్ సీనియర్ పాత్రికేయులు బుధవారం పరామర్శించారు. ముందుగా మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ప్రెస్ క్లబ్ సీనియర్ పాత్రికేయులు అబ్బు వెంకట్ రెడ్డి, రడం శ్రీనివాస్, కుండె. సురేష్, వంచ రాజేందర్ రెడ్డి, కాసర్ల నరసింహారెడ్డి, ఎండి సర్దార్. తోపాటు పలు మండలాల పాత్రికేయుల తో పాటు స్థానిక పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు కాంగ్రెస్ నాయకులు ఆశీర్వాదం



చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మండలంలో ని అక్కల్ చెడ గ్రామంలో చిన్నారులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యుడు బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్‌జీవితల కుమార్తె చిన్నారి అక్షయ నూతన వస్త్ర ఫలపుష్పలంకరణ వేడుకలు బుధవారం జరిగాయి. ఇందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్ననాయక్, నాయకులు బాధవత్ పెద్ద వీరు, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోనగిరి స్వామి, వార్డు సభ్యులు ఒంటరి రాజు, ఇస్లావత్ స్వరూప వీరు, ఈర్ల శ్రీను, భూక్య రాజేందర్, ఇస్లావత్ ఈర్యా నాయక్, తేజవత్ శివ, కరెడ్ల శివ, కక్కెర్ల మధుగౌడ్, ఇస్లావత్ రాంచంద్రు, పులిశెరు వెంకటేష్, బాధవత్ వెంకన్న, ఒంటరి అశోక్, రవి, తేజవత్ స్వామి, గొడిషాల రాజు, ప్రసాద్, పడిదం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రిక

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



శ్రీ కాళేశ్వరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు బుధవారం ఆలయ ఈఓ, పూజారి ఆహ్వానపత్రికను అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మరియు అర్చకులు కలెక్టర్ కు మహాశివరాత్రి ఉత్సవాల ప్రాధాన్యతను వివరించి, ఈ నెల 15 తేదీన నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, జాగరణ, రథోత్సవం తదితర వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. కలెక్టర్ రాహుల్ శర్మ మహాశివరాత్రి సందర్భంగా కాళేశ్వరం దేవస్థానానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని పేర్కొంటూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు వంటి అంశాల్లో సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. కాళేశ్వరం మహాక్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, పూజారి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 14 నుండి 16, వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులకు విధులు కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు జారీ చేశారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దేవాలయ పరిసరాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయం, అన్నదాన సత్రం, ప్రసాదం కౌంటర్లు, పార్కింగ్ స్థలాలు, గోదావరి ఘాట్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిబ్రవరి 15న సరస్వతి ఘాట్ వద్ద జరిగే తెప్పోత్సవం సందర్భంగా సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. 15వ తేదీ ఉదయం 4 గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారుజామున 2 గంటల వరకు ప్రధాన ఆలయంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని దేవాలయ ఈఓను ఆదేశించారు. మహదేవ్‌పూర్, కాటారం, భూపాలపల్లి మార్గంలో ఇసుక వాహనాల రాకపోకలపై నిషేధం విధించాలని తెలిపారు. పరిశుభ్రత, తాగునీరు, పారిశుధ్యంపై సమగ్ర చర్యలు చేపట్టాలని సబందిత అధికారులను ఆదేశించారు. బస్ స్టాండ్ నుండి గోదావరి ఘాట్ల వరకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం, అదనపు పారిశుధ్య సిబ్బంది నియామకం చేపట్టాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు, తాగునీటి సౌకర్యాలు, హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్ మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. ఘాట్ల వద్ద తాత్కాలిక డ్రెస్సింగ్ రూములు, సరస్వతి ఘాట్ శుభ్రపరచడం, వైద్య, అగ్నిమాపక, విద్యుత్ సదుపాయాలు104, 108 అంబులెన్స్ సేవలు, వైద్య శిబిరాలు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో అగ్నిమాపక వాహనం స్టాండ్‌బైలో, నిరంతర విద్యుత్ సరఫరా, తెప్పోత్సవం సందర్భంగా తాత్కాలిక విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, గోదావరి ఘాట్ల వద్ద భద్రతా చర్యలు, గజ ఈతగాళ్లు, రెస్క్యూ టీములు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, వృద్ధులు, చిన్నారుల కోసం తాత్కాలిక నీటి షవర్‌లు. రవాణా, వసతి అన్నదానం ఏర్పాట్లు చేయాలని అన్నారు. కాలేశ్వరానికి అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలని, హరిత విశ్రాంతి భవనంలో వీఐపీలకు వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల కోసం అన్నదానం, ప్రత్యేక ప్రసాదం కౌంటర్లు, అర్చన టిక్కెట్లు ఏర్పాటు చేయాలని దేవాలయ ఈఓ ను ఆదేశించారు. 15వ తేదీ రాత్రి జగరణ సందర్భంగా హరికథ, బుర్రకథ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 14 నుండి 16 వరకు కాలేశ్వరం మరియు పరిసర ప్రాంతాల్లో వైన్ షాపులు, బార్లు, మూసివేయాలని ఆదేశించారు. అన్ని శాఖలుసమన్వయంతో ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీలో 65 శాతం పోలింగ్

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీలో బుధవారం పోలింగ్ ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కొనసాగినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు, 86 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. మొత్తం 52,726 మంది ఓటర్లు నమోదై ఉండగా, అందులో పురుషులు 26,786 మంది, మహిళలు 25,936 మంది, ఇతరులు 4 మంది ఉన్నారు. పోలింగ్ శాతం వివరాలు ఉదయం 9.00 గంటలకు 12.32శాతం ఉదయం 11.00 గంటలకు 29.97శాతం మధ్యాహ్నం 1.00 గంటలకు 47.80శాతం మధ్యాహ్నం 3.00 గంటలకు 58.81శాతం సాయంత్రం 5.00 గంటలకు 65.18శాతం మొత్తంగా 34,367 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. అందులో పురుషులు 17,249 మంది, మహిళలు 17,115 మంది, ఇతరులు ముగ్గురు ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగాజిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఓటర్లు ఎంతో చైతన్యంతో, బాధ్యతా యుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల అభినందించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడంలో సహకరించిన ప్రజలకు, యంత్రాంగానికి, ఎన్నికల సమగ్ర సమాచారం ఎప్పటి కప్పుడు ప్రజలకు చేరవేసిన పాత్రికేయులను ఆయన ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో తదుపరి ప్రక్రియలను కూడా నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డులో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, రాష్ట్ర నాయకులు గౌతమ్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఎన్నికల భద్రతలో భాగంగా ఎస్పీ సంకీర్త్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించడం జరిగింది.






## సింగరేణి సీఎండీగా డా.జ్యోతి బుద్ధ ప్రకాశ్ నియామకం

**భూపాలపల్లి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ సేవల్లో కీలక మార్పులు చేపడుతూ 2002 బ్యాచ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్‌ను సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకఉ షెడ్యూల్డ్ కాస్ట్స్ డెవలప్‌మెంట్ శాఖలో కార్యదర్శిగా సేవలందించిన డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్‌నఉ ఆ భాధ్యతల నుంచి బదిలీ చేస్తూ, రాష్ట్రంలో కీలక ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. అదే విధంగా సింగరేణి సీఎండీగా కొనసాగుతున్న డి కృష్ణభాస్కర్‌ను బాధ్యతల నుంచి విడుదల చేశారు. డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ పరిపాలన రంగంలో విస్తృత అనుభవం కలిగిన అధికారి, జిల్లా కలెక్టర్‌గా, ఎన్నికల విభాగంలో ఉన్నత బాధ్యతలు, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి వంటి విభాగాల్లో కీలక పదవుల్లో పనిచేశారు. వైద్య విద్యాభ్యాసం కలిగిన అధికారి అయినప్పటికి, పరిపాలన సేవల్లో సమర్దుడిగా గుర్తింపు పొందారు. అయితే కొంత కాలంగా సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి సీఎండీ లేకపోవటంతో పరిపాలన, బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది. దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి సీఎండీని నియమించటం ద్వారా బొగ్గు ఉత్పత్తి, ఆర్థిక నిర్వహణ, సంస్థాగత నిర్ణయాల్లో స్పష్టత, స్థిరత్వం తీసుకురావటం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎంఎల్ఏ జీఎస్సార్

**భూపాలపల్లి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 30 వార్డులలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబుతో కలసి పరిశీలిస్తున్నారు. ఓటర్లకు అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ తీరుపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ ప్రజలు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొనటం జరిగిందని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం పెట్టుకుందని, అందుకే విచ్చల విడిగా ఓటర్లకు డబ్బులు పంపిణి చేశారన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని కాళేశ్వర దేవస్థానంలో ఈ నెల 14, 15, 16 తేదీలలో నిర్వహించనున్న మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా, హనుమకొండ మరియు భూపాలపల్లి నుండి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు భూపాలపల్లి డిపో మేనేజర్ ఏ. ఇందు తెలిపారు. కాళేశ్వర ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని అనుసరించి బస్సుల సంఖ్యను పెంచి నడిపిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రోజుకు హనుమకొండ నుండి కాళేశ్వరానికి మరియు భూపాలపల్లి నుండి కాళేశ్వరానికి కలిపి 40 ట్రిప్పులు నడుస్తున్నట్లు తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా అదనంగా భూపాలపల్లి నుండి 5 బస్సులు - 20 ట్రిప్పులు ప్రత్యేకంగా ప్రణాళిక చేయడం జరిగింది. మరిన్ని వివరాల కోసంభూపాలపల్లి బస్ స్టేషన్ ఎంక్వైరీ నెంబర్: 7382854256 సంప్రదించాలని కోరారు. ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మున్సిపాలిటిల్లో ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అసాంఘిక చర్యలకు తావులేకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అక్కడక్కడ చిన్నచిన్న తోపులాటలు జరిగినా చివరకు జిల్లాస్థాయి అధికారులు పర్యవేక్షణలో ఎటువంటి ఆటంకాలు లేకుండా పోలింగ్ ముగిసింది. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఓటర్లు తమ ఓటు వినియోగించుకోవడానికి



బారులు తీరారు. మున్సిపల్ పోలింగ్‌లో మహబూబాబాద్‌లో 75.60శాతం ఓటింగ్ పోలవగా, మరిపెడలో 85.76శాతం, తొర్రూరులో 77.99శాతం, డోర్నకల్‌లో 81.88శాతం, కేసముద్రంలో 86.14శాతం ఓటింగ్ నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. నూతనంగా ఏర్పాటైన కేసముద్రం మున్సిపాలిటిలో అత్యధింగా ఓట్లు పోలవగా, అత్యల్పంగా తొర్రూరులో ఓట్లు పొలైయ్యాయి. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఐదు మున్సిపాలిటిలు కలిపి 78.90శాతం ఓటింగ్ నమోదు అయింది.

## భూతగాదాలో ఒకరి మృతి

గార్ల,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: భూతగాదాలో వ్యక్తి మృతిచెందిన సంఘటన గార్ల మండలకేంద్రంలో చోటుచేసుకుంది. మృతుని భార్య షేక్ రేష్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 7వ తేదీన తన భర్త షేక్ అబ్బాస్, మామ షేక్ ఖాసీం, ఆడపడుచుల మధ్య జరిగిన ఇంటి స్థలం వివాదంలో తన భర్తకు తలపై బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించినట్లు తెలిపారు. మృతుని భార్య రేష్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.సాయికుమార్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి సహాయం

బయ్యారం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని మబ్బు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి తన వంతుగా 50కిలోల బియ్యం అందజేశారు. కంబాల ఐలయ్య, లతీఫ్, మబ్బు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు భూపాలపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పట్టణంలోని జంగేడు, కాశీంపల్లి వంటి ప్రాంతాలతో పాటు పలు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు.కలెక్టర్ ఆయా కేంద్రాల్లో ఓటర్ల క్యూ లైన్లను పరిశీలించి, పోలింగ్ జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారులు, జీపీఓ బండి శ్రీనివాస్, దూలం కిరణ్ తదితర ఉన్నతాధికారులు ఉన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రక్రియను విజయవంతం చేయాలని వారు కోరారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశాలు

**ఈనెల 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ**

**6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అవకాశం**

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త:



ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో వేలకు వేల రూపాయల ఫీజులు చెల్లించలేని పేద కుటుంబాల విద్యార్థులకు ఉచితంగా ఆంగ్ల మాధ్య మంలో విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం 2013లో ఆదర్శ పాఠశాలను నెలకొల్పింది. జిల్లా లో మొగుళ్లపల్లి, చిట్యాల, కాటారం, ఘణపురం, మహాముత్తారం, మల్హర్ మండలాలల్లో ఈ పాఠశాలలు ఉన్నాయి. ఆంగ్ల మాధ్యమంలో చదవాలను కునే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలు ఓ వరంలా మారాయి. మెరుగైన విద్య, సౌకర్యాలు కల్పిస్తుండటంతో మోడల్ స్కూళ్లకు ఆదరణ పెరిగింది. ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలకు ప్రకటన వెలుబడింది.ఆన్ లైన్ దరఖాస్తులు ఇలా..ఆదర్శ పాఠశాలలో ప్రవేశం కోసం వెబ్ సైట్ తెలంగాణయంయస్.సిజిజి.జోట.ఇన్ చేసుకోవాలి. ఆన్ లైన్ దార ఖాస్తు చేసుకున్న కాపీ తో పాటు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బోనఫైడ్ జిరాక్స్ పత్రాలు ఏ పాఠశాల ప్రవేశం కోసం నమోదు చేసుకున్నామో ఆ పాఠశాలలో అందజేయాలి.ఈ నెల 28 వరకు గడువు..ఆన్ లైన్ ద్వారా ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు కోసం జనరల్ కేటగిరీ విద్యార్థులకు రూ.200, ఈడబ్ల్యూఎస్ దివ్యాంగులు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రూ.125 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 19వ తేదీన ప్రవేశపరీక్ష ఉంటుంది.ప్రవేశ పరీక్ష విధానం....దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పరీక్ష అబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. అన్నీ మల్టీపుల్ చాయిస్ ప్రశ్నలే ఇస్తారు. మొత్తం 100 ప్రశ్నలు ఉండగా ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. ఆరో తరగ తిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షల్లో ఐదో తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. తెలుగు, గణితం, సైన్స్, సోషల్, ఇంగ్లిష్ సబ్జెక్టుల నుంచి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు.సీట్ల కేటాయింపు ఇలా...జిల్లాలోని ఆరు పాఠశాలల్లో 6వ తరగతిలో ఆరు వందల మంది విద్యార్థుల ప్రవేశం ఉంటుంది. దీంతో పాటు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు మధ్యలో వివిధ కారణాలతో మానివే సిన ఖాళీ సీట్ల ప్రవేశం కోసం అవకాశం ఉంటుంది. ప్రవేశాలు రోస్టర్ పద్ధతిలో నిర్వహిస్తారు. ఎస్సీ విద్యార్థులకు 15 శాతం, ఎస్టీ విద్యార్థులకు 6 శాతం బీసీ విద్యార్థులకు బీసీ ఎ7, బీసీ బీ10, బీసీ సీ 1, బీసీ డీ7, బీసీ ఈ4 శాతం సీట్ల కేటాయింపు ఉంటుంది. మిగితా 50 శాతం సీట్లను అలాగే ఓపెన్ కేటగిరీలో భర్తీ చేయనున్నారు. అన్నీ కేటగిరీలోనూ బాలికలకు 33 శాతం, దివ్యాంగు లకు 3 శాతం సీట్లు కేటాయించనున్నారు.మోడల్ స్కూల్ ప్రత్యేకత.... ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా బోధన... ఆంగ్ల మాధ్యమంలో విద్య... పక్కా భవనంతో తరగతి గదులు... నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం... విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వమే పుస్తకాలను అందజేస్తుంది... 8వ తరగతి విద్యార్థులకు జాతీయ ఉపకార వేతనాలకు ప్రతిభ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ... సైన్స్ కంప్యూటర్ ల్యాబ్ పాటు లైబ్రరీ సదుపాయం... 10వ తరగతి విద్యార్థులకు ఎన్టీఎస్ఎకు ప్రత్యేక శిక్షణ తరగతులు,స్థానికులకు ప్రాధాన్యంఆదర్శ పాఠశాలో 6వ తరగతి నుంచి 10వ తరగతిలో ప్రవేశం కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఇందులో 6వ తరగ తిలో 100 సీట్లు మిగితా నుంచి 10వ తర గతి వరకు ఖాళీలను భర్తీ చేస్తాం. స్థానిక విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తాం. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. తాళ్లపెల్లి రాకేశ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, కొర్కిశాల

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## క్రీడాకారులకు టీ షర్ట్‌లు పంపిణీ

బయ్యారం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని బయ్యారం స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా బుధవారం బయ్యారం గాంధీ సెంటర్ క్రీడామైదానంలో కత్తి సత్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు బయ్యారం ఐదవ వార్డు సభ్యుడు కత్తి రమేష్‌రాజా బయ్యారం స్పోర్ట్స్ టీం సభ్యులందరికి టీ షర్ట్స్ పంపిణీ చేశారు. గుడిసె దామోదర్, బచ్చల సాయి, గండు విజయ్, మండ నవీన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బివిజిరామ్‌జి చట్టాన్ని రద్దు చేయాలి

బయ్యారం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:



బివిజిరామ్‌జి చట్టంతో పాటు జాతీయ విత్తన బిల్లు 2025, కేంద్ర విద్యుత్ బిల్లులను తక్షణమే రద్దు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి ఐలయ్య డిమాండ్ చేశారు. బుధవారం సంఘం మండల అధ్యక్షుడు మానియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు నష్టం కలిగించే విధంగా జిరామ్‌జి చట్టాన్ని తీసుకొచ్చిందని దీని వలన కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని గతంలో ఉన్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం-2005ను కొనసాగించాలని జాతీయ విత్తన సవరణ ముసాయిదా బిల్లును, కేంద్ర విద్యుత్ బిల్లును వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా రైతు కార్మిక విధానాలను ఇప్పటికైనా విడనాడాలని లేనియెడల బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు దేశవ్యాప్త రైతు కూలీలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్, సక్రు, వీరభద్రం, మల్లేష్, మనోహర్, రాందాస్, భద్రాజి, సర్వయ్య, మంగ్య తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: మహబూబాబాద్ మున్సిపాలిటి ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే తన కూతురు 20వ వార్డులో బరిలో దించగా తమ ఓటు హక్కు 21వ వార్డులో ఉండడంతో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా గద్దె రవి తన సతీమణి గద్దె నీరజారాణి 35వ వార్డులో పోటీచేయగా గద్దె రవి ఓటు 21వ వార్డులో ఉండడంతో అక్కడే వినియోగించుకున్నారు.



## చిన్న నాగారంలో వైభవంగా ముత్యాలమ్మ తల్లి జాతర

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

చిన్న నాగారం లో శ్రీ ముత్యాలమ్మ తల్లికి బోనాల జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభాత వేళనే వేద పండితులు శ్రీ ముత్యాలమ్మ, మారమ్మ, పెద్దమ్మ, లోతుగుంట మైసమ్మ తల్లులకు సంప్రోక్షణ నిర్వహించారు. దేవస్థానం పునర్నిర్మాణ దాతలు వద్దిరాజు సోదరులు కిషన్, దేవేందర్, రవిచంద్ర(ఎంపీ), ఎంపీడీవో పార్థసారథి, వెంకన్న లు అందజేసిన పట్టు పీతాంబర వస్త్రాలు, పూలమాలలతో లోకపావనిలకు





అలంకరణ చేశారు. సర్పంచి చెడుపాక సుజాత యాకయ్య, ఉపసర్పంచి తుమ్మనపల్లి సతీష్, బైరు అశోక్ గౌడ్, బైరు శ్రీనివాస్, వార్డు సభ్యులతో కలిసి పూజలు చేశారు. వద్దిరాజు దేవేందర్ తో సహా వజ్ర, పద్మశ్రీ గ్రానైట్స్ ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు, బంధు, మిత్రులు శ్రేయోభిలాషులు అమ్మవారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకుని పులకించిపోయారు. అనంతరం పొట్టేళ్ళు, మేకలు, కోళ్లతో భక్తులు అమ్మవారికి మొక్కలు చెల్లించారు. సాయంత్రం వేళ భాజా భజంత్రీలు, డప్పు చప్పుళ్ళు, డీజే హోరు, శివశక్తుల పూనకాల మధ్య యువతులు, మహిళలు బోనాలను ఎత్తుకొని సామూహికంగా తరలి వెల్లి ప్రదక్షి ణలు చేశారు. ముత్యాలమ్మ తల్లికి బోనం చెల్లించుకొని పాడి పంటలు ఆయురారోగ్యాలతో ప్రజలను సుభిక్షంగా ఉంచాలని వేడుకున్నారు.

## కేజీబీవీ పాఠశాలలో కుష్టు వ్యాధిపై అవగాహన...

**పలిమెల, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త**

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న లెప్రసీ (కుష్టు) పక్షోత్సవాల భాగంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పంకెన గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది కుష్టు వ్యాధి లక్షణాలు, వ్యాప్తి విధానం, నివారణ చర్యలపై విద్యార్థులకు వివరించారు. కుష్టు వ్యాధి ఒకరి నుండి మరొకరికి దగ్గు, తుమ్ము, మాట్లాడేటప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వంటి కారణాల వల్ల ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల పాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు, మాంసాహారం వంటి సమతుల్య పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని సూచించారు. అదేవిధంగా చర్మంపై రాగి వర్ణంలో ఉండే స్పర్శలేని మచ్చలు కనిపించినట్లయితే వెంటనే సమీపంలోని వైద్య ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రారంభ దశలో గుర్తిస్తే కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈఓ వి. సోనాజి , హెచ్ వి వి. లక్షి ్మ , ఎంపిహెచ్ ఏ. సత్యనారాయణ, ఏఎన్ ఎం సిహెచ్. శ్రీలత మరియు కేజీబీవీ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## మన ఊరుమన బాధ్యత అభివృద్ధిలో వ్యాపారుల పాత్ర కీలకం : సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ

**కొత్తగూడ ఫిబ్రవరి 11 ప్రభాత వార్త :**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ ఆధ్వర్యంలో వర్తక వ్యాపారులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వ్యాపారులు తమ షాపుల ముందు చెత్తను వేయకూడదు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ మీ వద్దకు వస్తుందని, చెత్తను నేరుగా ట్రాక్టర్‌లోనే వేయాలని



సూచించారు. రహదారిపై రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా షాపుల ముందు వస్తువులను ప్రదర్శించకూడదు. రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టిఫిన్ సెంటర్లు రోడ్డు పైన పెట్టకూడదు రోడ్డు వెడల్పు తగ్గించాలని వ్యాపారస్తులు కోరారు. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని, లగేజీ కవర్ల రూపం మాపాలని కోరారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణం, మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాంసం, కూరగాయల విక్రయాలు: కూరగాయలు, చికెన్, మటన్ విక్రయించే వారు వ్యర్థాలను రోడ్లపై పారవేయకూడదని, పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గ్రామ పంచాయతీ నుండి వ్యాపార లైసెన్స్ తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామ పరిశుభ్రత మన అందరి బాధ్యత. వ్యాపారస్తులు గ్రామ పంచాయతీ నిబంధనలకు సహకరించి కొత్తగూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు దేవులపల్లి రాజు, వాసం సాయి ప్రియా, కంగాల నాగేశ్వరావు, మరియు స్థానిక వర్తక సంఘం ప్రతినిధులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పుర పోరు

**బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యంఈ నెల 13న ఓట్ల లెక్కింపు**

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాలలో ఉత్కంఠ నడుమ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. మున్సిపాలిటీల పరిధిలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు నిరాటంకంగా కొనసాగింది. పలుచోట్ల ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ సమయం ముగిసేసరికి క్యూలైన్లలో ఉన్నవారికి అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఎన్నికల ప్రక్రియ చాలావరకు ప్రశాంతంగా ముగిసాయి. ఓటు వేసేందుకు యువత ఆసక్తి... కొత్తగా ఓటు వచ్చిన 1819 ఏళ్ల యువత ఓటు హక్కు నియోగించుకోవడానికి ఆసక్తి చూపారు. పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. హైదరాబాద్, వరంగల్ వంటి ప్రాంతాల్లో చదువుకుంటున్న యువత, బెంగళూరు, హైదరాబాదు, చెన్నై వంటి నగరాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న యువకులు పెద్ద సంఖ్యలోనే మంగళవారం పరకాల కు చేరుకున్నారు. క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్ఫీలు దిగి.. మై ఓట్.. ఓట్ ఫర్ బెటర్ ఫీచర్ (నా ఓటు.. నా మంచి భవిషత్తు కోసం) అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేయడమే కాకుండా.. మిత్రులకు ఫోన్ చేసి తొలిసారిగా ఓటు వేశానంటూ ఓటు వేసిన ఆనందం పంచుకోవడం కొసమెరుపు. వృద్ధులు సైతం అధిక సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వయోవృద్ధుల కోసం ఉచిత రవాణా సౌకర్యం...వయోవృద్ధుల కోసం ఉచిత రవాణా సౌకర్యం వారి యొక్క ఇంటి దగ్గర నుండి పోలింగ్ స్టేషన్‌కి, పోలింగ్ స్టేషన్ నుండి ఇంటి వద్దకు కల్పించడం జరిగింది. వాటితో పాటుగా దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. బూతుల వారీగా మహిళలు, యువత, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పా చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ ఆకర్శనీయంగా మారాయి. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి...మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శభరీష్ సందర్శించి పోలింగ్ సరళి, ఏర్పాట్లను పరిశీలించారు. ఎవరి ధీమా వారిదే....మున్సిపల్ ఎన్నికలు ముగియడంతో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఎవరికివారు విజయావకాశాలపై అంచనాలు వేసుకుని గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్స్ లను పట్టణంలోని గణపతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలకు తరలించారు.



# తొర్రూరు వార్త

## గ్రామ ఆభివృద్దే మా ప్రధాన లక్ష్యంసర్పంచ్ తమ్మడపల్లి కుమార్

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ఇనుగుర్తి గ్రామ అభివృద్ధే మా ప్రదాన లక్ష ్యమని స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నాడు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు



నిర్మాణ పనులను సర్పంచ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి పునాదులు పడతాయని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు. సర్పంచ్ గై బాధ్యతలు స్వీకరించినాక తొలి అభివృద్ధి పనులకు శ్రీకారం తిట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపు లక్షీ ్మకాంత్, వార్డు సభ్యులు వేముల శ్రీను, బూర ఇస్తారి, దేవులపల్లి వెంకన్న, నద్దునూరి ప్రశాంత్, దేవులపల్లి యాకలక్షీ ్మ, పరుపాటి రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కొడకండ్ల నరేందర్, శ్రీరాం చందర్, కిష్టయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి : సీఐటీయు

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా నేడు జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్‌ఈవో సుదర్శన్ కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ని అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అప్పనంగా దారాదత్తం చేస్తూ 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తున్నారని, ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పిలుపునిచ్చిన నేటి సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఎడ్ల స్వరూప, రాధ, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన కేసముద్రం మున్సిపల్ ఎన్నికలు....

## 86.14 శాతం పోలింగ్

*కేసముద్రం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త....*

నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత ముగిసాయి. కేసముద్రం మున్సిపాలిటీలో 16 వార్డులకుగాను ఎన్నికలు నిర్వహించడం జరిగింది. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని దణ్ణసరి ప్రభుత్వ పాఠశాల 2, 3, సబ్ స్టేషన్ పాఠశాల లో 4 పోలింగ్ కేంద్రాలు, అదేవిదంగా మున్సిపాలిటీ కేంద్రంలో 6 వార్డులకు గాను జడ్పీఎస్ఎస్ లో పోలింగ్ కేంద్రాలు 11,12,13,14,15, ఉప్పరపల్లి రోడ్డులోని పాఠశాల లో 1 వార్డు పోలింగ్ కేంద్రం, అదేవిదంగా అమీనాపురంలోనీ పాఠశాలలో 5,6 కేసముద్రం విలేజ్ లో జడ్పీఎస్ఎస్లో 7,9,10,16, పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో 8 వార్డులకు పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపాలిటీ ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సయ్యమానం పాటిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నరు. కాగ కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వల్లబ్ వెంకటేశ్వర్లు దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నరు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తనయులు వేం కృష్ణ భార్గవ్, వేం కృష్ణ కీర్తన్ లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**ఎన్నికలు ముగిసాయి...**

**అభ్యర్థుల భవితత్వం బ్యాలెట్ భాక్షుల్లో.....**

ఎన్నికలు అయితే ముగిసాయి కానీ ఎవరికి ప్రజలు పట్టం కడతారో అనేది అందరిలో ఉత్కంఠ రేపుతుంది. అటు అధికార పార్టీలో ఇటు ప్రతిపక్ష పార్టీలో పోటాపోటీగా ఎన్నికలు జరిగాయి. కాగా ఎక్సిట్ పోల్స్ మాత్రం అధికర పార్టీకే పట్టం కడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.10 నుంచి 12 స్థానాలు కాంగ్రెస్, బీఆర్ఎస్ 3 నుంచి 4, బీజేపీ 1 నుంచి 2 స్థానాలు వచ్చే అవకాశం ఉంది. కాగా నాయకులు ఎవరికి వారు తామే గెలుస్తాము. మేమే అధ్యక్షులుగా సిట్లో కూర్చుంటామనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎవరికి వారు ఎన్ని చెప్పుకున్నా ప్రజల తీర్పే తుది తీర్పు ఆ తీర్పు వెలుపడే సమయం ఈ ఒక్కరోజు కన్నుమూస్తే మర్నాడు ఎవరి జాతకాలు ఏంటనేది తేలిపోతుంది. అప్పటిదాకా అభ్యర్థులకు, పార్టీ నాయకులకు కంటిమీద కునుకు లేకుండా పోయే పరిస్థితి నెలకుంది. ప్రజలు మాత్రం ఎంతో ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నట్టు కనపడుతుందని భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడే శుక్రవారం 13వ తేదీ వరకు వేచి చూడాల్సిందే. కాగా 16 వార్డుల్లో కేసముద్రం మున్సిపాల్ పోలింగ్ ముగిసే వరకు 86.14 శాతం నమోదైనట్లు సంబందించిన అధికారులు తెలిపారు.



## బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి

### ప్రచార రథాన్ని ప్రారంభించిన : ఎంపీవో

*కొత్తగూడ ఫిబ్రవరి11 ప్రభాత వార్త :*

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ఎంపివో రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో షేర్ ఎన్జీవో జస్ట్ రైట్ ఫర్ చిల్డన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన బాల్య వివాహాల అవగాహన రథాన్ని ఎంపీవో జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అన్నారు. బాల్యవివాహాలు పిల్లలు చదువు ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని అన్నారు. మహబూబాబాద్ జిల్లా ను తెలంగాణ రాష్ట్రం ను బాల్య వివాహాలు లేని జిల్లా గా రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మడల కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న, ఉమామహేశ్వరి,గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# శివాలయానికి మహాశివరాత్రి శోభ

### రేపటి నుండి మూడు రోజుల వేడుక
### 15న ఆదిదేవతల కళ్యాణోత్సవం
### కొనసాగుతున్న ఏర్పాట్ల ప్రక్రియ

*గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం మహాశివరాత్రి వేడుకల శోభ సంతరించుకుంటున్నది. ఈనెల 15న మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈనెల 13 నుండి శివరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనుండగా అందుకు అవసరమైన ఏర్పాట్ల దిశగా నిర్వాహకులు బిజీగా మారిపోయారు. ఏకశిలపై శివపార్వతులు విగ్రహ రూపంలో కొలువుదీరి ఉన్న ఇక్కడి శివాలయానికి అరుదైన ఆలయంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఒకప్పుడు శిథిల దశకు చేరిన ఆలయంలో కేవలం మహాశివరాత్రి వేడుకలను మాత్రమే అంతంత మాత్రంగా నిర్వహించే స్థితి నుండి భక్తుల సహకారం, పలువురి కృషి ఫలితంగా నేడు ఆలయం అన్ని రకాలుగా అభివృద్ధి చెందగా నిత్య ధూపదీప నైవేద్యాలు, పూజలు, భజనలతో అలరారుతున్నది. ప్రతి సంవత్సరం కార్తీక మాసోత్సవ వేడుకలతో పాటు కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవం, లఘు కళ్యాణం, జ్వాలాతోరణ వేడుకలను, ప్రతి మహాశివరాత్రికి మూడు రోజుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో ఈసారి మహాశివరాత్రిని ఎప్పటిలాగే వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన పనులు చేపడుతున్నారు. వారం రోజుల క్రితం నుండే ఈ పనులకు శ్రీకారం చుట్టి గుడికి పెయింటింగ్ వేయడంతో పాటు షామియానాలు, విద్యుత్ దీపాల సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. అయితే మహాశివరాత్రి వేడుకల నేపథ్యంలో ఐదు రోజుల క్రితం ఆలయ కమిటీ విషయంలో కొంత వివాదం తలెత్తింది. కమిటీలో మార్పులు చేర్పులు చేయాలంటూ వచ్చిన వాదన ఘర్షణ వాతావరణానికి దారి తీసే పరిస్థితి రాగా పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. పరస్పర సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని పోలీసు అధికారులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చిన నేపథ్యంలో కమిటీ వ్యవహారాన్ని తాత్కాలికంగా పక్కన పెట్టి అందరూ ఏర్పాట్ల దిశగా ఉద్యుక్తులయ్యారు. ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణ చర్యల వైపు ఉపక్రమించారు. దీంతో మూడు రోజులుగా ఆలయంలో పనుల సందడి నెలకొంది.

**మూడు రోజుల వేడుకలు ఇవే:**

ఈనెల 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గూడూరు సనాతన శివాలయంలో ఈనెల 13 నుండే ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. కార్యక్రమాల కార్యాచరణను భక్తులకు చేరవేసే దిశగా సోషల్మీడియా వేదికగా ఆలయ కమిటీ ప్రచారం ప్రారంభించింది. కమిటీ నిర్ణయించిన ప్రకారం ఈనెల 13న తొలిరోజు సుప్రభాత సేవతో కార్యక్రమాలను ప్రారంభించి శివలింగానికి అభిషేకాలు, మహాగణపతి పూజ, ప్రత్యేక హోమాలు, వర్ధిని సందర్శన, భజనలు నిర్వహించనున్నారు. ఆ తెల్లవారి రెండో రోజు కూడా ప్రత్యేక అభిషేకాలు, రుద్రహోమం, నవగ్రహ హోమం, మహానైవేద్యం, హారతులతో ఆరోజు కార్యక్రమాలు ముగిస్తారు. ఇక ఈనెల 15న మహాశివరాత్రి నాడు ఆ రోజంతా పూజా కార్యక్రమాలతో పాటు భక్తులకు సర్వదర్శనం, రుద్రాభిషేకం నిర్వహించి అదేరోజు రాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. కాగా సనాతన శివాలయంలో నిర్వహించే మహాశివరాత్రి వేడుకల్లో భక్తులు పెద్దెత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.








## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

*కొత్తగూడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక, రైతు కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 12న జరుగు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని!!!ఐ ఎఫ్ టి యు, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న అన్నారు. స్థానిక పాలడుగు కృష్ణ స్మారక భవనంలో ఏఐకేఎంఎస్, ఐ ఎఫ్ టి యు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్యుల సమావేశం గట్టి సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు!! మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్!!!కార్పోరేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ లాభాలు చేకురుస్తున్నారని, పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను, 8గంటల పనిదినాలను రద్దు చేస్తు నాలుగు లేబర్ కోడ్లను తీసుకవచ్చి కార్మిక వర్గానికి ద్రోహం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి, ప్రపంచానికి అన్నం పెడుతున్న రైతాంగానికి సాదించుకున్న సబ్సిడీ లను ఎం ఎస్ పి చట్టాన్ని అడ్డుకోవడమే కాకుండ వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పోరేట్లకు దారాదత్తం చేయడానికి నూతన విద్యుత్ చట్టం, నూతన విత్తన చట్టం రూపొందించి అమలుకు పూనుకోవడం రైతు వ్యతిరేక విధానాలకు అద్దం పడుతుందని అన్నారు. పోరాడి సాదించుకున్న ఉపాధి హామీ పథకం చట్టాన్నకి తిలోదకాలు ఇస్తున్నారని,రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకోవచ్చారని అన్నారు. ఈ బందుకు స్థానిక వర్తక వాణిజ్య వ్యాపారస్తులు సంపూర్ణంగా తమ మద్దతును ప్రకటించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, సోమన్న, బూర్క బుచ్చి రాములు, వెంకట్రాములు, వెంకన్న, జామ్లు, రాయుడు, తదితరులు పాల్గొన్నారు.




## అందరికి అందుబాటులో యూరియా..

*పలిమెల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో రైతులకు యూరియా ఎరువు అందుబాటులో ఉంచుతూ ఫర్టిలైజర్ అప్లికేషన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న వారికి పాక్స్ సేల్ పాయింట్ వద్ద యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంపత్ పాల్గొని రైతులకు స్వయంగా యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సంపత్ మాట్లాడుతూ..మారుమూల ప్రాంతాల్లో సిగ్నల్ సదుపాయం లేకపోయినా కూడా చాలా మంది రైతులు ఫర్టిలైజర్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి రైతుకు సమయానికి ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్థానిక ఏఈఓ శరత్ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ అవసరమైన మార్గదర్శకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. పారదర్శక పంపిణీలో దృష్టి రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా పంపిణీ నిర్వహిస్తున్నామని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దందేరా రాజేందర్, కుమ్మరి మల్లయ్య, మాజీ సర్పంచ్ చెన్నూరు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.





# సిగ్నల్ సమస్యతో ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు..!

**లబ్ధిదారుల్లో అయోమయం**

**-ముకునూరు, తిమ్మేటిగూడెం**

**గ్రామాల్లో ఆందోళన**

**పలిమెల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని ముకునూరు గ్రామపంచాయతీ మరియు దమ్మూరు గ్రామపంచాయతీ తిమ్మేటిగూడెం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులు సాంకేతిక సమస్యల కారణంగా నిలిచిపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఫోటోల అప్‌లోడ్‌కు సిగ్నల్ లోపం**

**బేస్‌మెంట్ పనులు పూర్తి కాకుండా డబ్బులు ఆలస్యం**

ఇందిరమ్మ ఇళ్లలో చాలా ఇళ్లు ఇప్పటికే బేస్‌మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్నప్పటికీ, సంబంధిత అధికారుల ద్వారా ఫోటోలు అప్లోడ్



చేయడానికి అవసరమైన సిగ్నల్ నెట్‌వర్క్ సక్రమంగా లేకపోవడంతో బిల్లులు సిస్టమ్‌లో నమోదు కావడం లేదని గ్రామస్థులు తెలిపారు. దీంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం తదుపరి విడత నిధులు విడుదల కావడం ఆలస్యం అవుతోంది. అప్పులు చేసి పనులు పూర్తి చేసిన లబ్ధిదారులు ఆర్థిక సంక్షోభం ఇప్పటికే నిర్మాణానికి అప్పులు చేసి పనులు చేపట్టిన లబ్ధిదారులు బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "పని పూర్తయినా బిల్లు పడకపోవడం వల్ల కార్మికులకు చెల్లింపులు చేయలేక ఇబ్బంది పడుతున్నాం. సిగ్నల్ సమస్య పరిష్కారం కావాలి" అని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి..**

**ప్రత్యామ్నాయ పద్ధతులు అమలు చేయాలి...**

గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్య పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ సాంకేతిక విధానం ద్వారా బిల్లులు ప్రాసెస్ చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జడ్పి ఉన్నత పాఠశాల, హనుమాన్ నగర్‌లోని మాస్టర్ మైండ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి ఏర్పాట్లు, ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 52,726 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 26,786 మంది పురుషులు, 25,936 మంది మహిళలు,



ఇతరులు 4 మంది ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 30 వార్డులకు 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 104 మంది ప్రెసైడింగ్ అధికారులు, 104 మంది అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులు, 312 మంది ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించి వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. 86 పోలింగ్ కేంద్రాల్లో 149 వెబ్‌కాస్టింగ్ యూనిట్ల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. కొన్ని కేంద్రాల్లో లోపల మరియు బయట రెండు చోట్ల వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల పర్వం

**ఓటర్లను నీడలా**

**వెంటాడిన ప్రలోభాలు**

**కొన్ని చోట్ల అత్యుత్సాహం**

**ప్రదర్శించిన పోలీసులు**

**ఉత్సాహంగా ఓటింగ్ లో**

**పాల్గొన్న ఓటర్లు**

**వర్ధన్నపేట ఫిబ్రవరి 1 ప్రభాత వార్త**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల పర్వం ముగిసింది. అడపాదడపా ఉద్రిక్తతలు, విమర్శల మధ్య ఓటరు నాడి స్పష్టంగా వినిపించింది. రికార్డు స్థాయిలో 86.23 శాతం పోలింగ్ నమోదు కావడం ఓటర్లలో పెరిగిన చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. అయితే, ఈ ఎన్నికలు కేవలం ఓటింగ్ శాతంతోనే కాకుండా, రాజకీయ వ్యూహాలు వినూత్న పాలన అంశాలు వార్తల్లో నిలిచాయి. సాధారణంగా మున్సిపల్ ఎన్నికల్లో కనిపించే దానికంటే భిన్నంగా, వర్ధన్నపేటలో భారీగా



పోలింగ్ నమోదు కావడం విశేషం. 86 శాతానికి పైగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ప్రభుత్వ అవగాహన కార్యక్రమాలు స్థానిక సమస్యలపై పట్టు పెంచుకున్న ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. ఈ ఎన్నికల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది హరిత పోలింగ్ కేంద్రం. ప్లాస్టిక్ రహిత సమాజం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా రూపొందించిన ఈ కేంద్రం అందరినీ ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ సత్యశారద, సీపీ సన్‌ప్రీత్ సింగ్ స్వయంగా కేంద్రాన్ని సందర్శించి ఓటర్లను ప్రోత్సహించడం అధికారుల నిబద్ధతను చాటింది. మొదటిసారి ఓటు వేసిన వారికి పెన్ ఓటు రిస్ట్ బ్యాండ్ అందించడం ద్వారా ఓటింగ్‌ను ఒక సామాజిక బాధ్యతగా కాకుండా పండుగలా మలచడంలో యంత్రాంగం విజయం సాధించింది.

**ప్రలోభాలు..**

ఎన్నికల ప్రక్రియ ఒకవైపు పారదర్శకంగా సాగుతున్నా, మరోవైపు డబ్బుల పంపిణీ ఆరోపణలు నీడలా వెంటాడాయి. 3వ వార్డులో చోటుచేసుకున్న ఘర్షణలు రాజకీయ పార్టీల మధ్య ఉన్న పోటీ తీవ్రతను ప్రతిబింబించాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు చివరి నిమిషం వరకు ప్రయత్నించాయి. ఎన్నికల విధుల్లో భాగంగా శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, కొన్ని చోట్ల అత్యుత్సాహం ప్రదర్శించారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా 3వ వార్డులో బీజేపీ అభ్యర్థి కొండేటి సత్యం పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు ఉద్రిక్తతకు దారితీసింది. ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## కౌంటింగ్ సిబ్బంది శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నియమితులైన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. కౌంటింగ్ విధులకు నియమించ బడిన సిబ్బందిని వారి సంబంధిత అధికారులు రెండు రోజులపాటు విధుల నుండి విడుదల చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ శిక్షణ తరగతి 12.02.2026 తేదీన ఉదయం 10:30 గంటలకు అంబేద్కర్ స్టేడియంలోని మినీ ఫంక్షన్ హాల్, భూపాలపల్లిలో నిర్వహించబడుతుందని తెలిపారు. నియమితులైన సిబ్బంది అందరూ సమయానికి హాజరై శిక్షణలో పాల్గొనాలని సూచించారు. అలాగే కౌంటింగ్ విధులు 13 తేదీన ఉదయం 7:00 గంటలకు అదే ప్రాంగణంలో ప్రారంభమవుతాయని, అందరూ తప్పనిసరిగా హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరి సహకారం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**





మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమ తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. మున్సిపాలిటిలోని 13వ వార్డు ఎంపిపిఎస్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 35వ వార్డులో ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షురాలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ 19వ వార్డులో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండి ప్రారంభమైన పోలింగ్‌లో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## ఒత్తిడిని జయిస్తేనే ఉన్నత భవిష్యత్తు

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

విద్యార్థులు సానుకూల ఒత్తిడిని జయిస్తేనే లక్ష్యాలను సాధించగలరని మోటివేషనల్ స్పీకర్ కాజాంపురం దామోదర్ అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిభను గుర్తించి నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ చదువుతోపాటు విలువలు, వ్యక్తిత్వవికాసం అవసరమన్నారు. ఆత్మవిశ్వాసంతో నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డా. నహీదా పర్వీన్, దామెర నర్సయ్య, తేరాల యుగంధర్, శ్యామ్ పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**



కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 62మంది యువ విద్యార్థినులను సురక్షితమైన విజయవంతమైన భవిష్యత్తుకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్ స్కిల్స్ పై మూడు వారాల శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. రమణ, అలాగే డాక్టర్ ఎం.డి. ఆసిమ్ ఇక్బాల్, అదనపు కంట్రోలర్, కాకతీయ విశ్వవిద్యాలయం హాజరయ్యారు. గౌరవ అతిథులుగా షేక్ పాషా, సీనియర్ మేనేజర్, ఐసెట్ అకాడమీ, శ్రీ బోధిసత్వ కుందు, ట్రైనర్ పాల్గొన్నారు. వారు నేటి డిజిటల్ ప్రపంచంలో సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఎం. రేఖశ్రీ, డి. భాగ్యలక్ష్మీ, డా.పి. సంతోష్ కుమార్ సమన్వయం చేస్తున్నారు.